నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 3 సెప్టెంబర్ 2025 18 పేజీలు

### ఎగువ మానేరు ప్రాంతంలో ధ్వంసమైన రోడ్లను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు
- పశువులను నీటి ప్రవాహ ప్రదేశాలకు తీసుకెళ్లవద్దు
- రైతులు, ప్రజలు, మత్స్యకారులు జాగ్రతగా ఉండాలి



సూర్య గంభీరావుపేట

నర్మాల ఎగువ మానేరు ప్రాంతంలో మానేరు వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, సోమవారం "రహదారులకు వర్షఘాతం" ఎగువ మానేరు ప్రాంతంలో రోడ్లు ధ్వంసం, కామారెడ్డి- సిద్దిపేట నిలిచిన రాకపోకలు, నర్మాల -కోలమద్ది మధ్యలో మానేరు వరదకు దెబ్బతిన్న రహదారి, పదుల సంఖ్యలో గ్రామాలకు తెగిన సంబంధాలు అనే శీర్షికన "సూర్య" ప్రచురించగా.. మం గళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వరదకు తెగిన రోడ్లను పరిశీలించారు. వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారుల మరమ్మతులకు ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులను (మిగతా 2లో)

సూర్య ఎఫెక్ట్


సూర్య
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 2 సెప్టెంబర్ 2025 12 పేజీలు
రహదారులకు
వర్షఘాతం..
- ఎగువ మానేరు ప్రాంతంలో రోడ్లు ధ్వంసం
- నర్మాల- కోల్లమద్ది మధ్యలో మానేరు వరదకు దెబ్బతిన్న రహదారి
- పదుల సంఖ్యలో గ్రామాలకు తెగిన సంబంధాలు..



### గణేష్ నిమజ్జనానికి

## పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- నిమజ్జన ప్రాంతాల పరిశీలన

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గణేష్ నిమజ్జన ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.మంగళవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన మానకొండూర్ చెరువు, కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ పరిశీలించారు. నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా (మిగతా 2లో)



### కవిత సస్పెన్షన్ బాధాకరమేకానీ పార్టీ ప్రయోజనాల కోసం

## కేసీఆర్ నిర్ణయం స్వాగతయోగ్యం



- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బీఆర్ఎస్ నాయకురాలు కవిత సస్పెన్షన్ బాధాకరమే అయినా, పార్టీ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ "కేసీఆర్ వ్యక్తిగత సంబంధాల కంటే పార్టీ శ్రేయస్సుకే ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తారు. గతంలోనూ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై (మిగతా 2లో)

### భూ దరఖాస్తుల పరిష్కారం

## త్వరితగతిన పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

సూర్య- సుల్తానాబాద్,

భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ (మిగతా 2లో)

### సైబర్ నేరాల పట్ల విద్యార్థులు

## అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ మహేష్ బిగితే
- సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దు
- ర్యాగింగ్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

సూర్య రాజన్న సిరిసిల్ల.

సైబర్ నేరాల పట్ల విద్యార్థినీ విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణలోని కల్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్లో వికాస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన విద్యార్థులకు స్వాగత కార్యక్రమానికి ఎస్పి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల బారిన పడుతున్న వారిలో యువత ఎక్కువ సంఖ్యలో (మిగతా 2లో)





# ఎగువ మానేరు ప్రాంతంలో ధ్వంసమైన రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

(మొదటి పేజి తరువాయి)

ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో మానేరు ప్రవహించే గ్రామాల రైతులు, పశువుల యజమానులు మూగజీవాలను నీరు పారే ప్రాంతాలకు తీసుకువెళ్ళవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రవాహంతో గంభీరావుపేట మండలంలో దెబ్బతిన్న రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్లు, విద్యుత్ పరికరాలను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. నర్మాల నుంచి లింగన్నపేట వెళ్లే రహదారి మొత్తం వరదలకు పాడైంది. రహదారులు, మిషన్ భగీరథ పైప్ లైన్లు, విద్యుత్ పరికరాలకు వెంటనే మరమ్మతు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, పనులు వేగంగా పూర్తి చేసి నీటి, విద్యుత్ లైన్ లను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. వర్షాలు తగ్గే వరకూ పశువుల కాపరులు నీటి ప్రవాహం ప్రదేశాలకు జీవాలను తీసుకువెళ్ళవద్దని సూచించారు. రైతులు, ప్రజలు, మత్స్యకారులు వరద ప్రవాహాల వద్దకు వెళ్లకూడదని పేర్కొ న్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసిల్దార్ మారుతీ రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5న నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో భారీకేడ్లు ఏర్పాటు చేయాలని, తగిన సామర్థ్యంతో ఉన్న క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. అవసరమైన మరమ్మతులు తక్షణం చేసేం దుకు నిపుణులను అందుబాటులో ఉంచాలన్నారు. చెరువులో బోట్లను, ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నీటి పారుదల, విద్యుత్, అగ్నిమాపక, పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ గణేష్ నిమర్జనం నేపథ్యంలో నగరంలో, నిమజ్జన ప్రాంతాల వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా దారి మళ్లింపు, వన్ వే వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్, సిపి నిమజ్జన ప్రాంతాలను, చెరువు పరిసరాలను డ్రోన్ సాయంతో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ సమితి నాయకులు రాధాకృష్ణారెడ్డి, రమేష్ విద్యాసాగర్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# కవిత సస్పెన్షన్ బాధాకరమే కానీ పార్టీ ప్రయోజనాల కోసం కేసీఆర్ నిర్ణయం స్వాగతయోగ్యం

(మొదటి పేజి తరువాయి)

ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పుడు కూతురిపైనా అదే ధోరణి పాటించడం ఆయన నాయకత్వ బలం, కఠిన నిర్ణయాలు తీసుకునే ధైర్యాన్ని ప్రతిబింబిస్తోంది" అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై శత్రువులు చేస్తున్న ఆరోపణలకు తోడుగా కవిత వాఖ్యలు రావడం పార్టీకి తీవ్ర నష్టం కలిగించిందని, ప్రత్యేకంగా రాష్ట్ర ప్రజల్లో విశ్వసనీయత కలిగిన హరిష్ రావు లాంటి నాయకుడిపై అవినీతి ఆరోపణలు చేయడం తగదని కొప్పుల ఈశ్వర్ వ్యాఖ్యానించారు.తెలంగాణ రాష్ట్రం సాధన కోసం 14 సంవత్సరాలు నిరంతర ఉద్యమం చేసిన కేసీఆర్, అధికారానికి కట్టుబడి ఉండకుండా పదవులను వదులుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. పార్టీ ప్రయోజనాల కోసం సొంత బిడ్డను కూడా వదులుకునేంత గొప్ప నాయకత్వం ఆయనది. ఇది ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం" అని అన్నారు.బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని, పార్టీకి నష్టం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే ఎలాంటి మినహాయింపు ఉండదని ఈ నిర్ణయం మరోసారి స్పష్టం చేసిందని తెలిపారు.

# రైతుల యూరియా బాధలు తీర్చాలి

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో వరి సాగు చేసే రైతులకు సరిపో యేటంత యూరియాను ప్రభుత్వం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం టిఆర్ఎస్ నాయకులు హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు నెల పూర్తి అయిన ఇప్పటి వరకు రైతులకు కావలసిన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. యూరియా బస్తాలు లేక రైతులు సింగిల్ విండోల చుట్టూ, ఫర్టిలైజర్ షాపుల చుట్టూ తిరుగుతు న్నారని అన్నారు. రైతులను ఇబ్బందుల పాలు చేస్తే ప్రభుత్వానికి ప్రయో జనం ఏముంటుందని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపులేని విధానంతో యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. రైతులకు ఇబ్బంది కలిగించని విధంగా త్వరగా యూరియా ను తెప్పించి ప్రజలకు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి.

(మొదటి పేజి తరువాయి)

ఉన్నారని, మొబైల్ ఫోన్లో ఆకట్టుకునే ప్రకటనలు చూసి అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్లో వలలో పడుతున్నారన్నారు. విద్యార్థులలో సైబర్ నేరాల పట్ల చైతన్యం తీసుకరావాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని విద్యాసంస్థలలో సైబర్ వారియర్ల చేత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థినులు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని సూచించారు.సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయాలని, భయపడవ ద్దని తెలిపారు. ఈ సందర్భంగా లోన్ యాప్స్, షేర్ మార్కెట్, ఏపీకే ఫైల్స్, కొరియర్ ,క్రెడిట్ కార్డ్,మ్యాట్రి మోని,లాటరీ గిఫ్ట్,మల్టీ లెవల్ మార్కెటింగ్ ,క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, గిఫ్ట్ ఫ్రాడ్ సోషల్ మీడియా తదితర మోసలపై విద్యార్థులకు జిల్లా సైబర్ సెల్ టీమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ తొలి దశలోనే కట్టడి చేయాలని,ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కళాశాల యాజమా న్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడికను గమనిస్తూ ఉండాలని,కళాశాల ఆవరణలో సీనియర్స్ జూనియర్స్ అనే తేడాలు లేకుండా స్నేహపూర్వకంగా చదువు కొనసాగించాలని కోరారు .ర్యాగింగ్ కు దూరంగా ఉంటూ భవిష్యత్తులో ఉన్నత స్థానంలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల లకు అలవాటుపడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో విద్యార్థులు కూడా భాగస్వామ్యం కావాలని అన్నారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ కృష్ణ, సైబర్ సెల్ ఆర్.ఎస్.ఐ జునైద్, కళశాల ప్రిన్సిపాల్ జగన్, కళశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్టమైన ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ - గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

**సూర్య ధర్మపురి:**

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని రాయపట్నం బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జన ప్రాంతాలను వారు పరిశీలించారు. గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశా లపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు.ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిట ేషన్, తగినంత హై మాస్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సి పల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, ఆర్డీఓ మధు సుధన్, డిఎస్పీ రఘుచందర్, ధర్మపురి సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భూ దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సాధా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి హైకోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను సిద్ధం చేసి పెట్టుకొవాలని , ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ కింద భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ రకాల దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం చేయాలని, అసైన్మెంట్ భూములకు పట్టాల కోసం వచ్చిన దరఖాస్తులలో అర్హుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ బషిరుద్దిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వామిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని బండ అంకుస్ రోడ్ లో గల విశ్వామిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం జరిగింది. వినాయక మంటపం వద్ద ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు కొలిపాక శ్రీనివాస్, కొలిపాక అజయ్, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

బుధవారం 3 సెప్టెంబర్ 2025




### మానేరు వాగులో గల్లంతైయిన నాగయ్య కుటుంబానికి

# రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సాయం

**- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షల చెక్కు అందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- వరదలో మృతి చెందిన పశువుల యజమానులకు రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కుల పంపిణీ**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద గల్లంతైయిన రైతు నాగయ్య కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసింది. అలాగే వరదలో చనిపోయిన పశువుల యజమానులకు పరిహారం చెక్కులను పంపిణీ చేసింది.

**- ఆర్థిక సహాయం అందించి... భరోసా కల్పించి...**

గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద పంపుకాడి నాగయ్య మానేరు దాటుతూ గత నెల 27న గల్లంతు అయ్యారు. ఆయన ఆచూకీ కనిపెట్టేందుకు ఐదు శాఖల అధికారులు, సిబ్బందితో ఇప్పటికే



వెతుకుతున్నారు. ఈ సందర్భంగా పంపుకాడి నాగయ్య భార్య లక్ష్మీకి రూ. ఐదు లక్షల విలువైన చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం అందజేశారు.

**- పశువుల యజమానులకు...**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమీది మణెమ్మకు చెందిన రెండు పశువులు, ప్రవీణ్ గౌడ్‌కు చెందిన ఒక పశువు వరదలో గల్లంతు అయ్యాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం చెక్కులు గడ్డమీది మణెమ్మకు రూ.లక్ష, ప్రవీణ్ గౌడ్‌కు రూ. 50 వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కొమిరి శెట్టి విజయ, సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశువుల సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తాహసిల్దార్ మారుతీ రెడ్డి,ఎంపీడీవో రాజేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరి శెట్టి తిరుపతి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఖాళీకి కాంగ్రెస్ కుట్రలు...

**- గోదావరి జలాలతో తెలంగాణ తల్లికిజల అభిషేకం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు**

**- కెసిఆర్ పై సిబిఐ కేసును ఖండించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**సూర్య చందుర్తి**

తెలంగాణ వరప్రదాయని అయిన కాళేశ్వరం ప్రాజెక్టు ఖాళీ చేసి మూసి వేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని చందుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల కల ఎల్లయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌పై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము మోపిన సిబిఐ కేసును తీవ్రంగా ఖండిస్తూ చందుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు మంగళవారం రోజున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరవీరుల స్తూపం వద్ద సిబిఐ కేసును నిరసిస్తూ అమరవీరులకు పూలతో ఘన నివాళులర్పించారు. అనంతరం



బస్టాండ్ ఆవరణలో గల తెలంగాణ తల్లికి గోదావరి జలాలతో అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారిపై బటాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ హటావో కాళేశ్వరం బచావో అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల కొన్నివేల ఎకరాల ఎడారిగా ఉన్న భూమి గోదావరి జలాలతో శశ్యామలంగా మారి దేశంలోనే ధన్యగార రాష్ట్రంగా మారిందని,అట్టి కాళేశ్వరంలో నీటిని ఖాళీ చేసి ఆంధ్రకు అప్ప జెప్పి కాళేశ్వరాన్ని మూసి ఎడారి రాష్ట్రంగా మార్చే యోజనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని దీనిని ప్రజలు గమనిస్తున్నారని కెసిఆర్, హరీష్ రావుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన సిబిఐ కేసును కూడా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తప్పు పట్టిందని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ అవినీతి పాలనపై నిరసన కార్యక్రమాలు చేపడితే పోలీసులతో కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకొని కాంగ్రెస్ చేస్తున్న అవినీతిని కప్పిపుచుకున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్‌లు జలగం కిషన్ రావు, తిప్పని శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఈవో ఎల్ రమాదేవి ఆకస్మిక తనిఖీలు

**- పలు విభాగాల పరిశీలన**

**సూర్య,వేములవాడ**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమాదేవి మంగళవారం ఆలయంలోని పలు విభాగాల్లో



ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా సెంట్రల్ గోదాం, లడ్డు ప్రసాద కౌంటర్, ప్రధాన బుకింగ్ కౌంటర్‌తో పాటు కళ్యాణ కట్ట, నూతనంగా ఏర్పాటు చేసిన స్వామివారి నిత్య కళ్యాణం, చండీ హెూమం, సత్యనారాయణ వ్రతం నిర్వహించే ప్రదేశాలను, ఆలయ పరిసరాలు పరిశుభ్రతలను జాగ్రత్తగా పరిశీలించారు. గోదాంలోని రికార్డులు, వస్తువులను సమగ్రంగా పరిశీలించిన ఈవో రమాదేవి ఆలయ పరిపాలనా సరళత, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను సిబ్బందికి అందించారు. ఈవో రమాదేవి మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సిబ్బంది అందరూ కృషి చేయాలని తెలిపారు.

## గణేష్‌ని మండపాల వద్ద కుంకుమ పూజలు, అన్న ప్రసాదం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక జోడాంజనేయ స్వామి దేవాలయంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనా



ధునికి పూజారి రాజూరి సద్గుణ చారి గణపతి అష్టోత్తర నియమావలిని పటించగా గ్రామా నికి చెందిన 20 మంది మహిళలు కుంకుమార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే రెయిన్బో యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణేశుని మండపం వద్ద గణనాధునికి పూజారి ఆయచిత్తుల శ్రావణ్ కుమార్ పూజలు నిర్వహించగా గ్రామానికి చెందిన 40 మంది మహిళలు గణేశునికి కుంకుమార్చనతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సాధు సజ్జన మండలి కళాకారులు, హనుమాన్, రేయిన్బో యూత్‌ల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆదితో ఈవో ఎల్ రమాదేవి భేటీ

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన కార్యనిర్వహణాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎల్ రమాదేవి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌ను వారి క్యాంప్ ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారి కండువా, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యనిర్వహణాధికారికి ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధి, వివిధ కార్యక్రమాలకు సంబంధించి భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి చర్చించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ చేపట్టిన ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల తన చిత్త శుద్ధి వ్యక్తపరిచారు.

## డ్రైనేజి నిర్మించాలని కాలనీ వాసుల నిరసన

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగేలాగూడెం కాలనీలో ఆరవ వార్డులో డ్రైనేజీ నిర్మించాలని మంగళవారం కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. కాలనీలో మురుగునీరు వెళ్లే దారి లేక గత కొంత కాలంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు ఆందోళనకు దిగారు. ఇళ్ల మధ్య మురుగునీరు చేరుచుండడంతో ఇళ్ల పరిసర ప్రాంతం దుర్గంధంగా మారాయని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని కాలనీవాసులు వాపోయారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లలోకి మురుగునీరు చేరిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో మహేందర్,లక్ష్మి,లత,స్నేహ తదితర కాలనీవాసులు ఉన్నారు.

## దీపాలంకరణ...

**సూర్య బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామంలో ఈగల్ యూత్, శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాల వద్ద నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండితో చేసిన దీపాలతో శివలింగం, ఓంకారం, స్వస్తిక్, విఘ్నేశ్వరుని



రూపాలలో దీపాలంకరణ చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనం తరం అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో ఈగల్ యూత్, శ్రీ గణేష్ యూత్ సభ్యులు, భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌ల సంఖ్య పెంచాలని ఎంపీడీవోకు వినతి

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాలలో పోలింగ్ బూత్‌లు పెంచాలని ఎంపీడీవో రాజేందర్ కు మంగళవారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. నర్మాల గ్రామంలో ఓటర్ల సంఖ్య 1859 ఉండగా రెండు పోలింగ్ బూత్‌లు మాత్రమే ఉన్నాయి. ఎన్నికల సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని,ఇంకా రెండు అదనంగా పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రె కిషోర్ గొర్రె సుదర్శన్ గరిగంటి నర్సింలు ఏడబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## జగిత్యాల

బుధవారం 3 సెప్టెంబర్ 2025




### నిమజ్జనానికి ఎలాంటి ఆటంకం లేకుండా

# సజావుగా సాగే విధంగా ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య మెట్‌పల్లి**

వినాయక నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో సజావుగా సాగే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం మెట్‌పల్లి పట్టణంలో నిమజ్జన ప్రాంతం వట్టి వాగును జిల్లా కలెక్టర్, ఎస్పీ అశోక్ కుమార్ లు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5,6 తేదీలలో రెండు రోజులు గణపతి నిమజ్జనం ఉన్నందున ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. బారి విగ్రహాలను క్రేన్ ల సహాయంతో నిమజ్జనం చేయాలని, వాగు లో తెప్పలను అందుబాటులో ఉంచాలని సూచించారు.అదే విధంగా నిమజ్జన ప్రదేశాలలో



గజ ఈతగాళ్లను, హెల్పర్లను అందుబాటులో ఉంచాలని, వారిని గుర్తు పట్టే విధంగా టీషర్టులు అందజేయాలని సూచించారు. భారీ విగ్రహాలు ఉన్నందున కరెంట్ పోల్స్ కిందికి కుంగిపోయి వైర్లు కిందికి వేలాడుతున్న స్థలంలో షాట్ సర్క్యూట్ కాకుండా వైర్లను ప్రస్తుతానికి తీసివేయాలని లేదా వైర్ల ఎత్తు పెంచాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిమజ్జన స్థలంలో బారికేడ్లు, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.నిమజ్జన ప్రదేశాలు సమస్యాత్మక ప్రదేశాల్లో పోలీస్ బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని, నిమజ్జనం శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని,నిమజ్జన దృశ్యాలు సీసీ కెమెరాలలో బంధించబడుతాయని చెప్పారు. పోలీస్, ఫైర్,మున్సిపల్, విద్యుత్, నీటి పారుదల శాఖలు సమన్వయంతో నిమజ్జనం సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వారి వెంట మెట్‌పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, డీఎస్పీ రాములు, సీఐ అనిల్, తహశీల్దార్ నీతా, ఎస్సై కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మోహన్, మున్సిపల్ డి ఈ. నాగేశ్వర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఆర్ ఐ అక్షయ్, మెప్మా టిఎంసి సోమిడి శివకుమార్, సంబంధిత సిబ్బంది, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా సంస్థపై దుష్ప్రచారంచేస్తే సహించేది లేదు

**- ఎన్.హెచ్.ఆర్.సి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రెండు తెలుగు రాష్ట్రాల్లో మా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు, భాధితుల పక్షాన న్యాయం కోసం పోరాడితే జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు మా సంస్థపై దుష్ప్రచారం చేయడాన్ని సహించేదిలేదని జాతీయ మానవ హక్కుల మండలి రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం తెల్పి చెప్పారు.మంగళవారం సంస్థ సభ్యులతో కలిసి జగిత్యాలలో రాష్ట్ర అధ్యక్షులు గంగారాం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వేయి మంది సభ్యులతో సంస్థ తెలుగు రాష్ట్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తూ భాధితుల పక్షాన నిలబడుతూనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మా సంస్థపై కొందరు తప్పుడు సమాచారంతో న్యాయస్థానాలకు వెళ్ళితే ఏపీ, ముంబాయి హైకోర్టులు ఫైల్ స్వీకరించలేదని చెప్పారు.గత 9 నెలల నుండి మా సంస్థపై ఫేక్ అంటూ నిరాధారంగా



ఆరోపణలు చేయడమే కాకుండా పోలీసులు, రిజిస్ట్రార్ శాఖ అధికారులకు పిర్యాదులు చేసిన ప్పటికీ జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్ పెక్టర్ లోతుగా విచారించి మా సంస్థ డాక్యుమెంట్లన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని లెటర్ ద్వారా క్లీన్ చిట్ ఇచ్చిన విషయం తప్పుడు పిర్యాదుదారులకు తెలియకపోవడం విచారకరమన్నారు. సేవా సంస్థలు ట్రస్ట్ ఆక్ట్ పరిధిలోకి రావని ముంబాయి హైకోర్టు వ్యాఖ్యానించిందని గంగారాం గుర్తు చేశారు.అన్నీ రకాల డాక్యుమెంట్లు ట్రస్ట్ నిబంధనలకు అనుగుణంగా ఉన్న మాసంస్థ చట్ట బద్ధతను శంకించడం తగదన్నారు.ప్రజల మధ్యల ఉండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే, అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి మా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటే కళ్ళుండి చూడలేని కబోదులు కొందరు మాపై ఆరోపణలు చేయడం వారి వివేకానికే వదిలేస్తున్నామని గంగారాం స్పష్టం చేశారు.మాపై దుష్ప్రచారం చేస్తున్న వారు నడుపుతున్న సంస్థపై జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో కేసు నడుస్తున్న విషయాన్ని మర్చిపోయి మాపై ఆరోపణలు చేయడాన్ని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి, ద్యాగల శ్రీనివాస్, జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కొక్కుల ప్రభాకర్, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ సంగెపు ముత్తు, జగిత్యాల పట్టణ అధ్యక్షులు దేవ్ సింగ్ రాథోడ్, ఫార్మర్ కోర్టు స్టేట్ కన్వీనర్ పాదం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**సూర్య ధర్మపురి**



కాళేశ్వరం ప్రాజె క్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి ఆరోపణలకి నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కేసును సిబిఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం మంగళవారం ధర్మపురి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, అయ్యోరి రాజేష్, చిలివేరి శ్యాంసుందర్, ఒద్నాల మల్లేశం, మొగిలి శేఖర్, అయ్యోరి వేణుగోపాల్, అనంతుల లక్ష్మణ్, సయ్యద్ ఆసిఫ్, వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో భాగంగా చెట్లు నాటిన అధికారులు

**సూర్య జగిత్యాల అర్బన్**

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖ, జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాలలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా అటవీ శాఖ అధికారి మాదాను రవి ప్రసాద్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్ పట్టణాలలో ఉన్న మినీ స్టేడియంలలో కూడా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు, మహేష్, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ నవీన్, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా జనసేన పార్టీ నాయకులు సట్ట సతీష్ ఆధ్వర్యంలో ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ 54వ జన్మదిన సందర్భంగా స్థానిక ధరూర్ క్యాంప్ వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు ఒక రోజు భోజనాన్ని అందించారు. అనంతరం చిన్నారులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేనకులు సట్ట సతీష్, శేఖర్ (చింటూ), కాచం గణేష్, మానాల నటరాజ్, గుడిసె లవ్ కుమార్, గుగ్గిల శివకుమార్, వురేడి శ్రీకాంత్, అనంతుల సతీష్, బెజ్జారపు శివకుమార్, కటకం సురేష్, కస ప్రణయ్, బింగి నవీన్, గుండేటి సాయి కృష్ణ, జోగ కళ్యాణ్, గంగారెడ్డి, ముత్యమ్ హరీష్ తదితరులు జనసేనకులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జిల్లాలో శాంతి భద్రతలను దృష్ట్యా సెప్టెంబర్ ఒకటి నుండి ముప్పై తేదీ నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి.సూచించారు. జిల్లా ప్రజలు పోలీసులకి సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలకు నిరసనగా ధర్నా


**సూర్య సారంగపూర్**



తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తేలు రాజు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై బీసీ ఘోష్ కమిషన్ పేరిట కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు రోడ్డుపై బైఠాయించడంతో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. స్థానిక ఎస్సై గీత ధర్నా చేస్తున్న స్థలానికి వచ్చి నిరసనకారులను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాంబార్ గంగాధర్, కొండ ప్రభాకర్, చుక్క అంజి, గుగుల్ భాస్కర్ నాయక్, సుమన్ నాయక్, అత్తినేని నరేష్, సాతర్ల రమేష్, అలీం,అరవింద్ గౌడ్, రాజయ్య,అరవింద్, రామానుజం, మాజీ సర్పంచ్ బైరీ మల్లేష్ యాదవ్, గుర్రపు స్వామి, పల్లపు వెంకటేష్, యూత్ నాయకులు మదన్,అలిశెట్టి వేణు, మదన్, ప్రేమ్, అంజి, భూక్య గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూర్ బాషా దూదేకుల సంఘం అధ్యక్షుడికి సన్మానం

**సూర్య కోరుట్ల టౌన్**



ఆదివారం రోజున నూర్ బాషా దూదేకుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఎం.డి.రహీం పాషాను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,దారిశెట్టి రాజేష్, వనత దుపుల అంజయ్య,పొట్టన సురేందర్,పేర్ల సత్యం, పహీం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు సాధించాలి

- ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలి
- రోజుకు 2.10 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరగాలి
- అన్ని ఏరియాల్లోనూ పొదుపు చర్యలు పాటించాలి
- పోటీని ఎదుర్కోవడానికి బొగ్గు నాణ్యత, ఉత్పత్తి వ్యయం తగ్గించడంపై ప్రత్యేక దృష్టి
- ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్. బలరామ్ స్పష్టీకరణ



**సూర్య, సెంటినరీ కాలనీ**

బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కోవడానికి వీలుగా ప్రతీ ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా బొగ్గు నాణ్యత పెంపుదలకు, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి కృషి చేయాలని సంస్థ, ఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. ముఖ్యంగా అన్ని ఏరియాల్లోనూ అనవసర దుబారాను నివారించి పొదుపు పాటించేలా ఏరియాల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో అన్ని విభాగాలు, అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, ఇందులో అలసత్వాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మంగళవారం సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జీఎంలతో నిర్వహించిన బొగ్గు ఉత్పత్తి, నూతన ప్రాజెక్టుల పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉత్పత్తికి విఘాతం కలిగిందని, జరిగిన నష్టాన్ని పూడ్చుకుని, ప్రస్తుత లక్ష్యాలను సాధించడానికి ఇకపై రోజుకు 1.8 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.10 లక్షల బొగ్గు రవాణా సాధించాలని లక్ష్యం నిర్దేశించారు. రోజుకు 12.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. వర్షాకాలం ఓపెన్ కాస్టు గనుల ఉత్పత్తిపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో భూగర్భ గనుల్లో ఉత్పత్తిని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాల వినియోగాన్ని పెంచాలని, ప్రతీ ఒక్క ఉద్యోగికి కేటాయించిన 8 గంటల షిఫ్ట్ సమయాన్ని కంపెనీ ఉత్పాదకతకు వినియోగించేలా చూడాలన్నారు. కొత్త ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణ విషయంలోనూ ఎస్టేట్స్ విభాగం అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలని, రికార్డులను ఆన్లైన్ చేయాలన్నారు. ఈ ఏడాది ప్రారంభించనున్న కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అనుమతులు వెంటనే సాధించాలన్నారు. కొత్తగూడెంలో వీకే కోల్ మైన్, ఇల్లందులో జే కే ఓ సి గనుల ను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది ప్రారం భించదలచుకున్న మూడు గనుల వల్ల 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం పెరుగు తుందని, అలాగే వచ్చే ఏడాది ప్రారంభించాలను కుంటున్న గనుల వల్ల మరో 10 మిలియన్ టన్నుల ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటి అనుమతుల పురోగతిపై రోజు వారీగా సమీక్ష నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్య నారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు,ఎం తిరుమల రావు, ఈడీ కోల్ మూవ్మెంట్ బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్, జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

## సెమీ కండక్టర్ శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సెమీ కండక్టర్ శిక్షణ కొరకు ఆసక్తి గల గిరిజన యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత మంగళవారం తెలిపారు. సెంటర్ ఫర్ నానో సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు నుండి గిరిజన పరిశోధన సమాచారం, విద్యా కమ్యూనికేషన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్ & క్యారెక్టర్జేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఎంఎస్సి ఇంజనీరింగ్ చదివిన వారు అర్హులని అన్నారు. ఆసక్తి గల గిరిజన యువతి యువకులు శిక్షణ కార్యక్రమం కొరకు ఆన్ లైన్ వెబ్ పేజీ www.cense.iisc.ac.in నందు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కుంకుమ పూజలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండ లం గంగారంలోని ప్రస న్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర స్వామి మంటపం వద్ద ఆలయ అర్చకులు నిట్టూరి అంబరీష్ శర్మ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి 21 పత్రులతో ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఆలయ అర్చకులు నిట్టూరి అంబరీష్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. గణేష్ భక్త కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గణేష్ భక్తమండలి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలిగేడు ఎస్సైగా మధుకర్

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్సైగా మధుకర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై సత్యనారాయణ బదిలీపై వీఆర్ రామగుండంకు వెళ్లారు.

## ఫోటో & వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త రేట్ల పట్టిక విడుదల

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



నిత్యావసరాలు ముడి సరుకులు పెరగడంతో ఫోటోగ్రాఫర్‌లందరూ నిర్ణయించిన కొత్త రేట్ల పట్టికను సంఘ అధ్యక్షులు అమ్మ చంద్రమౌళి ఆధ్వర్యంలో విడుదల చేశారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని ఎనిమిదవ కాలనీ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లంకొండ విజయేందర్ రెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఈరోజు ఫోటో స్టూడియోలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి గూడెల్లి తిరుపతి, కోశాధికారి నిమ్మల కుమార్, కోటగిరి శ్రీనివాస్, నవీన్, శంకర్, రఫ్ పాష, అనిల్, గుండ అశోక్, మోహన్ సాగర్, వాషిం, సాగర్, మహేష్, శ్రీనివాస్, శ్రావణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేత

**సూర్య-పెద్దపల్లి రూరల్**




పెద్దపల్లి మండలం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ తరగతి నుండి పదవ తరగతి (2024-25) అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందించారు. గ్రామానికి చెందిన పెర్క అమూల్య పదిలో ఫస్ట్ మార్కులు సాధించగ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎర్రోజుల చక్రపాణి రూ.3 వేలు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చెరుకు మహేందం రెడ్డి 1200తో పాటు 2వ తరగతి నుండి ఇంటర్ వరకు 18 మందికి దాదాపు రూ 30 వేలు నగదు ప్రోత్సాహకంగా అందించారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుల్లో రాణించాలని మహేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధురి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో డీజేలకు అనుమతులు నిషేధం

**- పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్**

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని డీజే ఆపరేటర్స్, ఓనర్స్ గణేష్ నిమజ్జనం సందర్భంగా డిజె సౌండ్ సిస్టం ను పెట్టరాదని పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనంలో డీజే సిస్టంలను వాడకుండా ఓదెల మండలంలోని 18 మంది డిజె సిస్టం ఆపరేటర్‌లను తహసీల్దార్ ఓదెల ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఎవరైనా డీజే ఆపరేటర్లు గణేష్ నిమజ్జనం సందర్భంగా డిజె సిస్టంను వాడిన, అద్దెకిచ్చిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వారిపై కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు వాటిల్లకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్సై రమేష్ తెలిపారు.

## ఆల్ఫోర్స్‌లో గణనాథునికి 151 నైవేద్యాలు

**సూర్య-సుల్తానాబాద్**



గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో గణనాథునికి 151 రకాలు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పండుగను పాఠశాలలో నిర్వహిస్తూ విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావాలను పెంపొందిస్తున్నామని, ప్రతి ఎటా పాఠశాలలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిత్య పూజ నిర్వహిస్తూ వినాయకుని విశిష్టతను విద్యార్థులకు తెలియజేస్తున్నామన్నారు. వేద పండితులు గూడ రమేష్ శర్మ మంత్రోచ్ఛారణల మధ్య అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాల వద్ద మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ ప్రత్యేక పూజలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మంటపాల వద్ద కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన ప్రసాద కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వర స్వాముల వారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ



మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ తదితరులున్నారు.

## 51 రకాలతో వినాయకుడికి మహా ప్రసాద కార్యక్రమము

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని జోన్-2 చర్చ్ లైన్‌లో ఉన్నటువంటి అంజనీపుత్ర వినాయక మండపము వద్ద 51 రకాలతో స్వామి వారికి మహా ప్రసాద కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### కాంగ్రెస్ సర్కార్ కుట్రలపై

# బిఆర్ఎస్ పార్టీ నిరసన

**- అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి - సుంకేశుల, ఎస్ఎల్బిసి, పోలవరంపై కమీషన్‌లు ఉండవా**

**- కాళేశ్వరం రెండు పిల్లర్లు కుంగితే కమిషనా - బిఆర్ఎస్ కోరుట్ల నాయకుల మండిపాటు**

**సూర్య కోరుట్ల టౌన్**

అపర భగీరథుడు కేసీఆర్ పై అక్రమ కేసులు పెట్టి,బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి..గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ చేస్తున్న కుట్రలకు నిరసనగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ మండలాలనాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ రోడ్డుమీద బయటయించి నిరాశన తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేసి నిరసన తెలిపిన మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్లు,మాజీ కౌన్సిలర్లు,నాయకులు తదితరులు.ఈ సంధర్భంగా మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో నలుమూలలకు నీళ్లు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన కెసిఆర్‌ని బద్నాం చేయాలని దురుద్దేశంతో చేస్తున్న ప్రయత్నం అని అన్నారు.రకరకాల కారణాలతో ఒక ఫేక్ కమీషనర్ను కూడా ఏర్పాటు చేసి బిజేపి, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని, కెసిఆర్ నీ ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలని దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును కేంద్రంగా చేసుకొని,తెలంగాణ ప్రజల యొక్క జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలనే ప్రయత్నంలో భాగంగానే,కాంగ్రెస్ ప్రభుత్వం,



రేవంత్ రెడ్డి కంకణం కట్టుకోని,పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేయడానికి చేతకావడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలపై ప్రజల దృష్టిని మరల్చడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టు చూపించి కెసిఆర్ ని బద్నాం చేయడం కోసం చేస్తున్న ప్రయత్నమని,రెండు రోజుల శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు పై చర్చ పెడితే ఆ చర్చలో మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ముఖ్యమంత్రి, మంత్రుల దగ్గర సమాధానం లేదని అన్నారు. నిన్నటి శాసన సభ సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రజల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దొంగ నాటకాలు తేటతెల్లం అయిపోయిందని అన్నారు.ఈ కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు నిర్మాణం జరిగింది, ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఎన్ని లక్షల ఎకరాలకు,ఎంత మంది రైతులకు ప్రయోజనం జరిగింది అనే విషయాలు సభ లో వివరించడం జరిగింది.ఘోష్ కమిషన్ అనేది సుంకేశుల కూలిపోతే రాదు, ఎస్ఎల్బిసి కూలిపోతే రాదు,పోలవరం ప్రాజెక్టు కూలిపోతే కమిషన్ రాదు,కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఇంత పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కుంగిపోతే,ఈ ప్రాజెక్టు నిర్మించిన ఎల్ అండ్ టి సంస్థనే 200 కోట్లతో రిపేర్ చేసే బాధ్యత తీసుకుంటామని చెప్పిన అనుమతి ఇవ్వకుండా, కావాలనే మభ్యపెట్టి, కాళేశ్వరం ప్రాజెక్టు విఫలం అని,పనికి రాదు అనే కుట్ర ఈ రేవంత్ రెడ్డి సర్కారు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నాదనీ,దీని ద్వారా ఏం జరగబోతోంది, చంద్రబాబు నాయుడు నిర్మించబోయే బనక చెర్ల ప్రాజెక్టుకు గోదావరి జలాలను అప్పచెప్పే ప్రయత్నం జరిగిందనీ,ఇప్పటికే అగ్రిమెంట్‌పై సంతకం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను ఏం మాట్లాడలేదు,ఏం చేయలేదు అని అబద్ధాలు చెబుతున్నాడు..అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో జన్మించిన తెలంగాణ తల్లి విగ్రహానికి కాళేశ్వరం నీళ్ళతో జలాభిషేకం చేసుకోవడం జరిగిందని చెప్పారు.రానున్న రోజుల్లో కేసిఆర్ పై ఎన్ని కమిషన్లు వేసుకుంటారో,ఎన్ని కేసులు పెట్టి సిబిఐ కి అప్పగిస్తారో..చూద్దాం అన్నారు..కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజల కోసం నిర్మించిన ప్రాజెక్టు మీరు ఎన్ని కుట్రలు చేసినా చివరికి సత్యం,ధర్మమే గెలుస్తుందని,ప్రజల కోర్టులో మాత్రం కాంగ్రెస్,బిజెపి పార్టీలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న కుట్రల విషయంలో శిక్ష తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఫహీమ్, కోరుట్ల మండలలకు చెందిన పలువురు నాయకులు,పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## జువ్వాడి భవన్‌లో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు...

**- రాజశేఖర్ రెడ్డితో తమకు ప్రత్యేక అనుబంధం ఉండేది**

**- రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తీరని లోటు**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల, మెట్పల్లి పట్టణల్లోని జువ్వాడి భవన్లో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి



నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య,ధర్మకర్తలు,నేతి శ్రీనివాస్, కటకం దివాకర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, తుమ్మనపల్లి రాంప్రసాద్,యామ రాజయ్య, నాయిని సురేష్,పాడెపు రమణ, మాధవరెడ్డి, ముఖిమ్, షకీల్, జాకీర్,బుర్ర మహేందర్ పాల్గొన్నారు.

## అభివృద్ధికి దిక్సూచి... వైయస్ రాజశేఖర్ రెడ్డి...

**- ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**



అభివృద్ధికి దిక్సూచి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళిలు అర్పించారు. పేద ప్రజలకు భరోసా అన్నదాతలకు అండ సంక్షేమానికి అభివృద్ధికి చిరునామా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించిన మహనీయుడు అని హమీద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గెరిగంటి రాజానర్స్, ఏడ పోయిన ప్రభాకర్, ఎండి ఆజాం, సోషల్ మీడియా కన్వీనర్ శంకర్ నాయకులు లచ్చయ్య లక్ష్మీనారాయణ గౌడ్ రాజు రెడ్డి బంగ్లా రాజు గౌడ్ ఎలుక రాజు దేశెట్టి రాజశేఖర్ టేకుమల్ల ప్రవీణ్ అక్కపెల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, మరెన్నో పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, నాగుల వంశీ, కౌడ గాని వెంకటేష్ ,సంభ లక్ష్మరాజం,మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఏనుగుల కనకయ్య, నల్లమోహన్, బోయిని పరుశరాములు, ఏనుగుల అనిల్ ఏనుగుల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా రజని

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన, విద్యావేత్త దాసరి రజని నియమితుల య్యారు. రజనిని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బిసి సంక్షేమ సంఘానికి కృషి చేస్తా అన్నారు. అందరికీ అందుబాటులో ఉండి బీసీ సంక్షేమ సంఘం మహిళల అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. రజనీ నియామకం పట్ల భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సీ ఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, నరెందుల శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, వేముల దేవరజమ్, వేముల పొచమల్లు, కొత్తకొండ బలాన్నా, బండారి మల్లికార్జున్, వీరన్న, బొంధుకురి శ్రీనివాస్, బశెట్టి దుబ్బరజం, తదితరులు హర్షం వ్యక్తం చేస్తు రజనిని సన్మానించారు.

## గిరిజన యువతీ యువకులకు శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలో గిరిజన యువతీ యువకులకు సెంటర్ ఫర్ నానో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు నుండి 2023–24 సంవత్సరంలో గిరిజన పరిశోధన సమాచారం, విద్య, కమ్యూనికేషన్ ఈవెంట్స్ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ & క్యారెక్టరైజేషన్ శిక్షణ అనే ప్రాజెక్ట్ లో శిక్షణా కార్యక్రమము నిర్వహిస్తున్నారని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కే.రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అసక్తి గల గిరిజన యువతీ యువకులు అట్టి శిక్షణా కార్యక్రమములకు ఆన్‌లైన్ వెబ్ పేజీ https://www.cense.llsc.ac.inలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## వైయస్సార్ సేవలు చిరస్మరణీయం...

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య మెట్‌పల్లి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని ఆయన పేద ప్రజల గుండె చప్పుడుగా మిగిలాడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం వైయస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని జువ్వాడి భవన్ లో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ఆకుల లింగారెడ్డి, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య, తుమ్మనపెల్లి రాంప్రసాద్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్, మాధవరెడ్డి, ముఖిమ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులకై దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2025 –26 విద్యా సంవత్సరానికి గాను కంప్యూటర్ సబ్జెక్టు బోధించుటకు అతిథి అధ్యాపకులకై అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్–1 బోధించుటకు అతిథి అధ్యాపకల అవసరం ఉందని పేర్కొన్నారు. ఇందుకుగాను సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55 శాతం మార్కులు ఎస్సీ ఎస్టీలకు 50 శాతం మార్కులు కలిగి ఉండాలన్నారు. పి హెచ్ డి/ నెట్/సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు, బోధన అనుభవం సర్టిఫికెట్ గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడునని, అర్హులైన అభ్యర్థులు సెప్టెంబర్ 4వ తేదీలోగా ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు కళాశాల పని దినములలో తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్స్ జిరాక్స్ తో పాటు కళాశాల కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 6వ తేదీన, శనివారం రోజు ఉదయం 10 గంటలకు కళాశాలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించబడునని తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు హాజరుకావాలని తెలిపారు.

# ప్రభుత్వ భూములు పరిరక్షించాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురికాకుండా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ పరిధిలోని 728 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ భూమికి పక్కాగా హద్దులు నిర్ణయించాలని, ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లోని అనధికార కట్టడాలను తొలగించాలన్నారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే ల్యాండ్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో జిల్లా పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడే



దుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి పక్కాగా హద్దులు నిర్ణయించాలని, రాతి కడీలు, సూచిక బోర్డులు చేసి ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

**- మానేరు రివర్ ఫ్రంట్ పరిశీలన**

మానేరు రివర్ ఫ్రంట్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. రివర్ ఫ్రంట్ నిర్మాణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రైవేటు భూములు సేకరించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు ఉన్నారు.



## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని వృద్దుల వికలాంగుల ఆశ్రమంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్, దేవేందర్ పటేల్, కొండ హరీష్, వసీం, ఇమ్రాన్, ఆసిఫ్, శంకర్ తదితర కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వైయస్సార్ అభిమానులు వృద్దులకు, వికలాంగులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. అంజన్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుల రుణమాఫీ వంటి పథకాలతో పేదలకు పెద్దన్నగా నిలిచారు. వైయస్సార్ లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కొద్ది రోజుల్లో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్ లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందికి పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి.రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గణిత విజ్ఞాన వేళలో శిశు మందిర్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక కరీంనగర్ కాలనీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ విద్యార్థులు శ్రీ సరస్వతీ విద్యా పీఠం ఆధ్వర్యంలో కరీంనగర్ విభాగ్ స్థాయి,శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంట లో గణిత విజ్ఞాన సంస్కృతీ మేలాలో కరీంనగర్ పాఠశాలకు చెందిన 43 మంది విద్యార్థులు బాలవర్గ,కిశోర వర్గలలో ప్రదర్శనలు, ప్రయోగాలు, క్విజ్ లు, పత్ర సమర్పణ మొదలగు అంశాలలో పాల్గొన్నారు. ఇందులో మోడల్ అఫ్ ద సెన్సార్ (సైన్స్)- మెరుగు శ్రీజయ్ -ప్రథమ (బాల వర్గ), మోడల్ బేస్ట్ ఆన్ మెన్సురేషన్ (మాథ్స్) - తుమ్మ అక్షిత్ సుందర్ (ప్రథమ) కిషోర వర్గ మోడల్ అఫ్ ఇన్నోవేటివ్ (మాథ్స్) -యాంసాని శ్రీవల్లి (బాల వర్గ) (ప్రథమ) సంస్కృతీ జ్ఞాన క్విజ్ ప్రథమ, స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి గణిత విజ్ఞాన సంస్కృతి మేళాకు అర్హత సాధించారు.వీరిని డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ఎలగందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకుళాదేవి, తదితరులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారని పాఠశాల ప్రధానచార్య సముద్రాల రాజమౌళి తెలిపారు.

## పి.యం.విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు కిట్స్ అందజేత

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలోని ఉప తపాల కార్యాలయం వద్ద విశ్వకర్మ యోజన కింద విశ్వ బ్రహ్మణ లబ్ధిదారులకు కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల శాఖ మాజీ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి హాజరయ్యారు. లబ్ధిదారుల కిట్స్ ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 18 కులాల పేదల కోసం ఉపయోగ పడే ఈ పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ల రవీందర్, బిజెపి మండల నాయకులు మునిగంటి శ్రీనివాస చారి, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, బీజేవైయం మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, ఐటీ సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, ఓబిసి మోర్చామండల అధ్యక్షులు బొమ్మ కంటి భాస్కరా చారి, ఓబీసీ మోర్చా మండల జనరల్ సెక్రెటరీ వద్దూరి రాజేంద్రా చారి, బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, బిజెపి మాజీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు జిట్టవేణి అంజిబాబు, బిజెపి మండల మాజీ మండల కార్యదర్శి మాదారం సత్యనారాయణ చారి,రుద్రారం బూత్ సోషల్ మీడియా కోటగిరి రవీంద్రా చారి,బిజెపి మాజీ మండల ప్రధాన కార్యదర్శి అక్కెపల్లి తిరుపతి చారి, వెంకటేష్, మహిపాల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన ఉత్సవ సమితి కమిటీ ఏర్పాటు

**సూర్య హుజురాబాద్**



గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని హుజురాబాద్ గణపతి నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వాహక కమిటీ మంగళవారం ఏర్పా టయింది. ప్రతి సంవత్సరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గణపతి నిమజ్జన ఉత్సవ సమితి గణపతి నవరాత్రుల సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన మంటపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా సంబంధిత పురపాలక సంఘం, రెవెన్యూ, పోలీస్, ఫైర్, విద్యుత్ శాఖల అధికారులతో అనుసంధానంగా ఉంటూ గణపతి నిమజ్జన ఉత్సవాలలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ఉత్సవ సమితి వారధిగా నిలుస్తుంది. గణపతి నిమజ్జన ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులుగా గందె శ్రీనివాస్, అధ్యక్షులుగా బుర్ర నటరాజ్, ఉపాధ్యక్షులుగా కెడి రాజు, ములుగు పూర్ణ చందర్, నల్లగొని రాకేష్, ప్రధాన కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా రాహుల్ రావుల, సహాయ కార్యదర్శులుగా కొమురవెల్లి సంతోష్, సదానందం, అయిత సందీప్, కొండ్ర మహేష్‌లు ఎంపికయ్యారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 5న జరిగే నిమజ్జన కార్యక్రమం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు రైతులు

**సూర్య గంగాధర**



గంగాధర మండలంలోని గ్రామాలలో రైతులకు యూరియా అందడం లేదంటూ మంగళవారం రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. గంగాధర మండలం కురిక్యాల ప్యాక్స్ సెంటర్ పరిధిలోని రైతులు, కురిక్యాల సహకార సంఘం ఎదుట జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. యూరియా సరఫరా చేసేంత వరకు ధర్నా విరమించేది లేదని భీష్మించుకొని జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిపై బైటాయించారు.

**- రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం**

**- మద్దతుగా బిఆరెస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

యూరియా కోసం రోడ్డెక్కిన పంటలకు సరిపడా యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండిపడ్డారు.ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల కోసం అన్నదాతలు గత పదిరోజులుగా యూరియా కోసం ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకం, ఆధార్‌కార్డుపై ఒక్క యూరియా బస్తానే ఇస్తుండడంతో ఐదెకరాలు, పదెకరాల భూమి ఉన్న రైతులకు అది ఏ మూలకు సరిపోదని పేర్కొన్నారు. ఎకరాకు సుమారు రూ. 30వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులకు ఎరువు వేసే సమయంలో యూరియా లభించకుండా పంట దిగుబడిలో ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు కూడా ఎరువుల కోసం ఇబ్బందిలేదన్నారు. ఆందోళన విరమించాలని స్థానిక ఎస్ఐ సూచించగా రైతులకు యూరియా అందిస్తే తాము ఆందోళన విరమిస్తామని రైతులు తేల్చి చెప్పారు. పోలీసులు జోక్యం చేసుకొని ధర్నా విరమింప జేశారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పట్టణ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**సూర్య కరీంనగర్**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పిఓ ఎంసి హెచ్ డాక్టర్ సన జవేరియాతో కలసి మోతాజ్ ఖానా పట్టణ ఆరోగ్య కేంద్రము తనఖీ చేశారు.పట్టణ ఆరోగ్య కేంద్రం యొక్క హాజరు పట్టిక, అసంక్రమిత వ్యాధు లైన అధిక రక్తపోటు, డయాబెటిస్ రోగుల రికార్డులను తనిఖీ చేసి వారికి పంపిణీ చేస్తున్న మందుల వివరాలను పరిశీలించారు పేషంట్లు అందరూ ప్రభుత్వము ఉచితంగా సరఫరా చేస్తున్న మందులను సద్వినియోగం చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఫార్మసీ స్టోర్స్‌లో మందులను పరిశీలించి ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు అనుగుణంగా మందుల నిల్వలను ఉంచుకోవాలన్నారు. తర్వాత ఆషాడే సమీక్ష సమావేశంలో పాల్గొని ప్రతి ఇంటింటికి ఫీవర్ సర్వేను చేస్తూ జ్వర పీడితులను గుర్తించి చికిత్స అందించాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తున్న సమయంలో గృహస్తులకు దోమ లార్వా నివారణ చర్యలపైన అందుకు ప్రతి మంగళవారము, శుక్రవారము డ్రైడే కార్యక్రమాలు నిర్వహించడంపై అవగాహన కలిగించాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజ

**సూర్య వీణవంక**

వీణవంక మండలంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలోని శివాలయంలో కుంకుమ పూజ కార్యక్రమం కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని మహా అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. కాగా ప్రతి రోజు భక్తి శ్రద్ధలతో భగవంతున్ని పూజిస్తూ భజన పాటలు ఆలపిస్తున్నారు. వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమంలో యూత్ సభ్యులు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు జరుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గణేష్ నిమజ్జన ప్రాంతాలైన జగిత్యాలలోని చింతకుంట చెరువు, కోరుట్లలోని అంబేద్కర్ కాలనీ దగ్గర పెద్ద వాగు, మెట్ పల్లిలోని వట్టి వాగును పరిశీలించారు. గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్ ను ఏర్పాటు చేయాలని, అవసరమైన క్రేన్లను, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో రద్దీని నియంత్రించడం, ప్రజల భద్రత వంటి అంశాలపై దృష్టి సారించాలని అధికారులకు వారు సూచించారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతుల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే విద్యుత్ వైర్లను సరిచేయాలని తెలిపారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా చూడాలని,



చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా సంసిద్ధంగా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, డిఎస్పీ రఘు చందర్, రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల, విద్యుత్, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ రాకముందే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పూర్తి కావాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కంటే ముందుగానే జిల్లాల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల, వన మహోత్సవం కార్యక్రమం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి క్రింద జిల్లాలో ఇప్పటి వరకు 4031 ఇండ్ల మార్కింగ్, 1892 ఇండ్ల బేస్మెంట్,414 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయిందని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన 1579 ఇందిరమ్మ ఇండ్లు మార్కింగ్ పెండింగ్ లో ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ రావడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్ధిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు. వన మహోత్స వం క్రింద నాటిన ప్రతి మొక్కకు సహాయార్థం కర్ర, ట్రీ గార్డ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల జియో ట్యాగింగ్ చేయాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వ హణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, రెగ్యులర్ గా ఫాగ్గింగ్ చేయాలని అన్నారు. వర్షాల తర్వాత సీజనల్ వ్యాధుల వ్యాప్తి అధికం అవుతుందని, మండల పంచాయతీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండటానికి వీలు లేదని అన్నారు. ఈ సమావేశంలో పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# సిరిసిల్ల కలెక్టర్.. ఉపాధ్యాయుడైన వేళ..

## - 7,8,9,10 విద్యార్థులకు పాఠాలు బోధించి.. ప్రశ్నలు అడిగి.. సమాదానాలు రాబట్టి

## - నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య గంభీరావుపేట**

విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠ్యాంశాలు బోధించాలని, అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం నర్మాలలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని అన్ని తరగతి గదులు, వంటగదిని స్వయంగా తిరిగి పరిశీలించారు.

**- పాఠాలు బోధిస్తూ...ప్రశ్నలు అడిగి.. సమాధానాలు రాబట్టి..**

7,8,9,10 తరగతులలోని విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్, హిందీ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు హిందీ టెక్స్ట్ బుక్ లోని పాఠ్యాంశాన్ని చదవలేకపోవడం గమనించి టీచర్ పై



అసహనం వ్యక్తం చేశారు

**- భవనం పైకప్పు లీకేజీ కాకుండా మరమ్మత్తు చేయించాలి**

విద్యాలయం గదుల్లోకి దోమలు, పురుగులు, పాములు రాకుండా కిటికీలను రిపేర్, మెష్ లు ఏర్పాటు చేయించాలని, వాటర్ లీకేజీలు, బిల్డింగ్ మీద నీరు నిల్వకాకుండా రూఫ్ లీకేజీ కాకుండా మరమ్మత్తు (వాటర్ ప్రూఫ్ఫింగ్) చేయించాలని అధికారులకు సూచించారు. విద్యాలయం, సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు.

**- 15 రోజుల్లో మళ్లీ వస్తా..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. మరో 15 రోజుల్లో విద్యాలయానికి మళ్లీ వస్తానని, తనిఖీ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజిత ఉపాధ్యాయులు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ విజయ సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు తాహసిల్దార్ మారుతీరెడ్డి ఎంపీడీవో రాజేందర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ సి రిజిస్ట్రేషన్ లో ఏఎన్ఎం నిర్లక్ష్యం

## - ఆమె విధి నిర్వహణపై ప్రజల అసంతృప్తి

**సూర్య మల్లాపూర్**

గర్భధారణ సమయంలో మహిళలను క్రమబద్ధంగా పర్యవేక్షించి నమోదు చేయాల్సిన (ఏఎన్సి) యాంటెనాటల్ కేర్ రిజిస్ట్రేషన్ ప్రకియలో ఏఎన్ఎం నిర్లక్ష్యంగా నమోదు చేయడంతో ఒకరికి బదులుగా మరొకరి పేరు రిజిస్ట్రేషన్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని రేగుంట, గొర్రెపల్లి గ్రామాల్లో గతంలో ఏఎన్ఎం గా విధులు నిర్వహించిన ఎల్.లచ్చమ్మ గొర్రెపల్లి గ్రామంలో ఏఎన్ సి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి వివరాలు సేకరించకుండా ఓ మహిళా రెండు సార్లు గర్భం దాల్చినట్లు ఎంసిహెచ్ కిట్ లో ఏఎన్ సి రిజిస్ట్రేషన్ చేసింది. అయితే సదరు మహిళా ప్రస్తుతం ఎఎన్సి నమోదు చేసుకోవాలని విధుల్లో వున్న ఏఎన్ఎం రాధ ని సంప్రందించగా మీరు ఇదివరకే ఏఎన్ సి లో రెండు సార్లు నమోదు అయ్యారని చెప్పడం మహిళను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ విషయమై ఆరా తీయగా గతంలో గొర్రెపల్లి లో విధులు నిర్వహించిన ఏఎన్ఎం లచ్చమ్మ తప్పుగా రిజిస్ట్రేషన్ చేసిందని తేలింది. కాగా సదరు మహిళా పేరుతో ఏఎన్ సి రిజిస్ట్రేషన్ కాకపోవడంతో కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ఏఎన్ఎం విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారని ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఆన్లైన్ ప్రక్రియలు ఇతరులతో నమోదు చేయిస్తారన్న ఆరోపణలు రెండు గ్రామాల్లోనూ అనేకంగానే వున్నాయి. ఆమె విధి నిర్వహణలో మెమో లు అందుకోవడం షరామాములే. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారిస్తారా..? ఏఎన్ఎం పై ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# మానేరు రివర్ ఫ్రంట్ భూసేకరణ వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




మానేరు రివర్ ఫ్రంట్ నిర్మాణంలో భాగంగా నదికి ఇరువైపులా ఉన్న ప్రైవేటు వ్యక్తుల నుండి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ భూముల సర్వే నెంబర్లు, భూ సేకరణ విస్తీర్ణం తదితర అంశాలపై ఇరిగేషన్ రెవిన్యూ, అధికారులతో చర్చించారు. సేకరణ ప్రక్రియ ఏ దశలో ఉందో అడిగి తెలుసుకున్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో ఈ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఆర్డీవో మహేశ్వర్, ఇరిగేషన్ డీఈలు వేణుగోపాల్, సంతోష్ పాల్గొన్నారు.

# కవిత గుర్తులు చెరిపివేత...

## - బీఆర్ఎస్ కార్యాలయంలో కవిత ఫోటోలు తొలగింపు

## - ఫేస్బుక్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్‌లో అన్ ఫాలో కొడుతున్న కార్యకర్తలు

**సూర్య మెట్‌పల్లి**



ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయడంతో రాష్ట్ర రాజకీ యాల్లో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఆమెను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు గులాబీ పార్టీ ప్రకటించిన కాసేపటికే బీఆర్ఎస్ కార్యాలయాల్లో కవిత ఫొటోలు, ఫొటోలు ఉన్న పోస్టర్లు, బ్యానర్లను పార్టీ శ్రేణులు తొలగిస్తు న్నారు. ఇందులో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కార్యాల యంలో కార్యకర్తలు కవితకు సంబంధించిన ఆనవాళ్లను తొలగించారు. ఎక్స్, ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ పేజీలను పార్టీ శ్రేణులు అన్ ఫాలో చేస్తున్నారు. కాగా జగిత్యాల జిల్లాలో కవిత ఏ కార్యక్రమానికి హాజరైన మొదటగా ఆతిథ్యమిచ్చే ఎమ్మెల్యే కార్యాలయంలో బహిష్కరణ ప్రకటన వచ్చిన కొద్ది నిమిషాల్లో కవితకు సంబంధించిన ఫోటోలను తొలగించడం పలువురిని



# ప్రభుత్వ కక్షపూరిత నిర్ణయాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ ధర్నా, రాస్తారోకో

**సూర్య, హుజురాబాద్**




కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ సిఎం కేసీఆర్ పై కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఏకపక్షంగా కమిషన్ నివేదిక ఇప్పించి సిబిఐ దర్యాప్తు అంటూ ఉండ డాన్ని నిరసిస్తూ మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ ధర్నా, రాస్తారోకో నిర్వహించింది. ఈ సందర్భంగా గులాబీ తమ్ముళ్లు పెద్ద ఎత్తున అంబేద్కర్ చౌరస్తా వద్ద వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిఆర్ఎస్ నాయకుల ధర్నా, రాస్తారోకోలతో జాతీయ రహదారి పై వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి కేసీఆర్ పట్ల ఆయన కుటుంబం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలు ఇచ్చి వాటిని అమలు చేసే పరిస్థితి ప్రభుత్వం వద్ద లేకపోవడంతో ప్రజల ఆలోచనలు డైవర్ట్ చేయడానికి ప్రతి ఎన్నికల ముందు ఏదో ఒక విషయాన్ని ముందు పెడుతుందన్నారు. కేవలం ప్రజల్లో కేసీఆర్ కు ఉన్న పేరును తగ్గించడం కోసం ప్రజలకు ఉపయోగపడే కాళేశ్వరం ప్రాజెక్టును వృధాగా ఉంచి గోదావరి నీళ్లను సముద్రంలో కలిసే విధంగా చేస్తే చంద్రబాబు నాయుడుకు అవకాశం దొరికే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పెద్ద ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కుంగితే ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని ప్రజల్లో ఒక తప్పుడు ప్రచారాన్ని జరిపి కేసిఆర్ పై వ్యతిరేకత తీసుకొని రావడానికి ప్రయత్నించిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే విధంగా అబద్ధపు ప్రచారాలను చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రభుత్వ ఆలోచనగా ఉందన్నారు. అందుకే పిసి ఘోష్ కమిటి నివేదిక ఏమీ తేల్చలేక పోవడంతో ఇప్పుడు సిబిఐ పేరుతో కేసిఆర్ ను ఇబ్బంది పెట్టాలని దురాలోచన కాంగ్రెస్ చేస్తుందని అన్నారు. తెలంగాణకు నీటిని అందించి భూగర్భ జలాలను పెంచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ పై అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజల్లో తప్పుడు అభిప్రాయాలు వచ్చే విధంగా కాంగ్రెస్, బిజెపి కలిసి చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఎన్ని కమిషన్లు వేసిన, సిబిఐ వచ్చిన కేసిఆర్ కు ఏమి నష్టం జరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, నాయకులు గందె శ్రీనివాస్, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, ఆకినపల్లి శిరీష, శ్రీదేవి, రేణుక, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భూ సేకరణ సమస్యలు పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, భారత జాతీయ రహదారి సంస్థ ప్రాంతీయ అధికారి శివశంకర్, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు నాగరాజు, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గ్రామాలు సర్వే నెంబర్ల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందిన పరిహారం, మార్కెట్ రేటు, భూమి అప్పగించకపోవడానికి కారణాలు వంటి వాటిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమా వేశంలో రెవెన్యూ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, సెర్ప్ ద్వారా అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాలు మహిళలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి సెర్ప్ సిబ్బంది మీద ఉందని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరన్ అన్నారు. మంగళవారం జిల్లా డి. ఆర్. డి. ఏ. కార్యాలయం లో సి.సి. ల సమీక్ష సమావేశం బదిలీల ఉత్తర్వుల పత్రాల జారీ పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు జిల్లా లో సెర్ప్ కార్యక్రమాలకు సంబంధంచి ప్రభుత్వం అప్పగించిన ప్రతి పనిని బాధ్యతతో చేయాలనీ, మార్కెటింగ్, బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, ఫామ్, నాన్ ఫామ్, సంస్థగత నిర్మాణం, ఆర్ సెటి, బి. సి. పాయింట్ తదితర అంశాలపై సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా లోని కన్యూనిటీ కో ఆర్డినేటర్ల బదిలీల ప్రక్రియ పత్రాలను సిబ్బందికి అందజేయడం జరిగింది. డిపియం లు రమేష్, నారాయణ, నాగేశ్వర్ రావు, స్త్రీనిధి ఆర్. యం. రాం నారాయణ, జిల్లా ఎపియ%శీ% లు ఏ. శ్రీనివాస్, కే. చక్రవర్తి, వి. గంగాధర్, యం. ఏ. హుస్సేన్, సిబ్బంది యం. దాస్ ,మరియా, రవీందర్, సత్యం, దేవయ్య, సంతోష్, అన్ని మండలాల సి.సి లు, యం ఎస్, సి. సి లు తదితరులు హాజరయ్యారు.

## బలవీర హనుమాన్ దేవాలయంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యేక పూజలు

**సూర్య మంథని**



మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట బలవీర హనుమాన్ దేవాలయాన్ని మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి భవాని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ సీనియర్ సివిల్ జడ్జి భవానిని శాలువాతో సత్కరించి, సన్మానించారు.

## బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ లో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన చీటి వినోద్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో ఫౌండేషన్ సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్ కన్నూరి నగేష్, కుక్క ప్రసాద్, మట్ట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల క్వార్టర్ల కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-2 జీఎం కార్యాలయం కాన్ఫ రెన్స్ హాల్ నందు ఇంత వరకు క్వార్టర్ లేని, చేంజ్ అఫ్ క్వార్టర్స్ కోసం ధరఖాస్తు చేసుకున్న ఆర్జీ 2, 3, ఏఎల్పీ, ఓసీపీ-1 అధికారులకు ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డిజిఎం (పర్సనల్) అరవింద్ రావు క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో 27 క్వార్టర్లకుగాను 7 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్ కి 5 మంది హాజరైనారు. అందులో 3 మంది అధికారులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, సెక్షన్ క్లర్క్ మమతా పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయునికి సన్మానం

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులలో కోమటి కొండాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గ్రేడ్ -2 గా పదోన్నతి పొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుల్లలో నియమించబడ్డారు. ఈ సందర్బంగా ఆదర్శ పాఠశాల ఇబ్రహీంపట్నం ఉపాధ్యాయులు నరేష్, రాజేందర్ లు శాలువా తో సత్కరించి, "గీతా దర్శనం" పుస్తకాన్ని అందించి శుభాకాంక్షలు తెలుడం జరిగింది.

## సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువకుడి రక్తదానం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



భాగ్యలక్ష్మి శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అత్యవసరం కావడంతో బంధువులు సహృదయ ఫౌండేషన్ను సంప్రదించారు. ఈ నేపథ్యంలో రామకృష్ణ సహృదయంతో ముందుకు వచ్చి, హైదరాబాద్ బంజారా హిల్స్ రేనోవా హాస్పిటల్లో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకుడిని సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తరుణ్ సామ్రాట్, ఎంబిడి సాయికిరణ్, మార్తా సాయి వినయ్, ఎంబిడి రోహిత్, తోట్ల అరవింద్, కొమ్ము వంశీ, జరుపుల పవన్, నరేందర్ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి అని సహృదయ ఫౌండేషన్ పిలుపునిచ్చింది.

## గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

### - పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్

**సూర్య-గోదావరిఖని:**



గణేష్ నవరాత్రుల అనంతరం జరిగేటువంటి గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలను ప్రజలు భక్తి భావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భక్తులను పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఆయన స్థానిక పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లకు సంబంధించిన రికార్డ్ లను తనిఖీ చేశారు. నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను వన్ టౌన్ పోలీసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనం రోజున పూజా కార్యక్రమాలు త్వరగా ముగించుకొని శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావర ణంలో జరిగేలా చూడాలని కోరారు. గణేష్ మండపాల వద్ద శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీసిపి వెంట గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏ.ఇంద్రసేనరెడ్డి, ఎస్ఐ లు భూమేష్, రమేష్, అనూష ఉన్నారు.

## ఘనంగా ఎల్ఐసి 69 వ వార్షికోత్సవ వేడుకలు..

**సూర్య మెట్పల్లి**




జీవిత బీమా సంస్థ, ఎల్ఐసి 69 వ వార్షికోత్సవ వేడుకలు పట్టణ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం జీవిత బీమా సంస్థ గురించి అవగాహన కల్పిస్తూ పట్టణంలోని ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. జీవిత బీమా చేసుకొని కుటుంబానికి భద్రతను కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె.వి.రామశర్మ, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ఎం బాల నర్సయ్య, ఏ శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, అర్పిత, ఏజెంట్లు మర్రి భాస్కర్, ఏ పురుషోత్తం, వెంకటరత్నం ,తుకారాం, ధనుంజయ, హకీమ్, సంక శంకరయ్య, దామోదర్, కమటం భరత్, దేశెట్టి జీవన్, ప్రదీప్, గంగాధర్, చిన్నయ్య, గణేష్, గంగ నర్సయ్య, తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వాన్ని విజయ పథంలో నడిపించిన

# మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### - వై ఎస్ ఆర్ వర్ధంతి వేడుకల్లో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**సూర్య మంథని**

కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వాన్ని విజయ పథంలో నడిపించిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాలర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ 2003లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడు నెలల పాటు పాదయాత్ర చేసి 2004, 2009 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపించి ముఖ్యమంత్రిగా పనిచేశారని అన్నారు. ముఖ్యమంత్రిగా తన పదవీకాలంలో రైతులకు ఉచిత విద్యుత్ , దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న గ్రామీణ ప్రజలకు ఆరోగ్య బీమా , ఉచిత పబ్లిక్ అంబులెన్స్ సేవ, గ్రామీణ మహిళలకు తక్కువ వడ్డీకి రుణాలు, గ్రామీణ



పేదలకు గృహనిర్మాణం, సబ్సిడీ బియ్యం, నిరుపేదలకు కళాశాల ఫీజుల తిరిగి చెల్లింపు, మైనారిటీలకు రిజర్వేషన్లు వంటి పథకాలను అమలు చేశారని అన్నారు. రాష్ట్రంలో ప్రబలంగా ఉన్న హింసాత్మక తీవ్రవాద వామపక్ష నక్సలైట్ ఉద్యమం కూడా ఆయన పదవీకాలంలో బలహీన పర్చారని అన్నారు. అంతేగాకుండా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా వ్యవసాయ భూమికి సాగునీరు అందించడానికి జల యజ్ఞం ప్రాజెక్టులను ప్రారంభించారని అన్నారు. ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలకు పెద్దపేట వేసి ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రాజకీయల్లోకి వచ్చారని, శ్రీధర్ బాబును ప్రోత్సహించి రెండు సార్లు మంత్రిగా చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి దేనని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, టీజీఈఆర్సి సలహాదారు శశి భూషణ్ కాచే, ఐఎన్టీయూసి జాతీయ ఉపాధ్యక్షుడు పేరవేన లింగయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, యూత్ అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, ఎస్ సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, ఎస్ సి సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సది, నాయకులు ఎరుకల ప్రవీణ్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, దొరగోర్ల శ్రీనివాస్, రాం రాజశేఖర్,నాగుల రాజయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్-గ్రేడ్-2 పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

### - సీఎండీకి సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



జూనియర్ అసిస్టెంట్-గ్రేడ్-2 పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,డీజీఎం గోళ్ల రమేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా కృష్ణమూర్తి కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాదులోని సింగరేణి భవన్ లో సిఅండ్ఎండి నుణావత్ బలరాంకు వినతి పత్రం అందజేశారు. సింగరేణి సర్క్యులర్ నెంబర్: సీఆర్ పి/పీ.ఈ.ఆర్/ఆర్/2024/1371, తేదీ 23.03.2024 ప్రకారం 360 జూనియర్ అసిస్టెంట్ (గ్రేడ్-%××%) పోస్టులను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడి ంది. అనంతరం తేదీ 10.01.2025 ప్రకారం పై నోటిఫికేషన్ రద్దు చేయబడి మళ్లీ రీ-నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ పోస్టులతో పాటు నోటిఫై చేయబడిన ఇతర పోస్టులు చాలా తక్కువ సమయంలోనే భర్తీ చేయబడ్డాయి. అయితే జూనియర్ అసిస్టెంట్ (గ్రేడ్-%××%) పోస్టుల భర్తీ మాత్రం నిలిపివేయబడింది.ఈ పోస్టులను ఇకపై ఏ ఆలస్యం లేకుండా తక్షణమే భర్తీ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి భూక్య కృష్ణమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వాంకుడోత్ శివ కోరారు . ఈ పోస్టులు భర్తీ చేయడం వల్ల అనేకమంది కొత్తగా చేరిన అర్హతలు కలిగిన గిరిజన ఉద్యోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వాస్తవానికి గిరిజన అభ్యర్థులు ఓపెన్ కాంపిటీషన్ ద్వారానే కాకుండా 10% రిజర్వేషన్ కోటా ద్వారానూ ఈ పోస్టుల్లో పెద్దఎత్తున ఎంపిక కావడానికి బలమైన అవకాశమ్ ఉంది కాబట్టి ఈ పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని వారు అభ్యర్థించారు. సింగరేణి సీఎండీ ని కలిసిన వారిలో అండర్ మేనేజర్ సుమన్, ధరావత్ రమేష్, కూడా ఉన్నారు.

## అప్రమత్తత పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**సూర్య బీర్పూర్**



ముందస్తు అప్రమత్తత పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను దూరం చేయొచ్చని తుంగూర్ గ్రామీణ వైద్య సిబ్బంది పేర్కొన్నారు. తుంగూర్ గ్రామంలో గ్రామీణ వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.వైద్య శిబిరంలో భాగంగా జ్వర సర్వే ,మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు.వాతావరణ మార్పులు అపరిశుభ్రతతో దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు.దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రం చేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను విధిగా పాటించాలన్నారు,కాచి చల్లార్చిన నీటిని తాగడం ఉత్తమం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్ పి సుష్మా, ఏఎన్ఎమ్ ఇందిరా,అరుణ ఆశలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం

### - మండల బిజెపి నాయకులు

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోందని బిజెపి నాయకులు ఆరోపించారు. మంగళవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం, జూలపల్లి గ్రామాలను మండల బిజెపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో పర్యటించారు. ఆయా గ్రామాల పాఠశాలలను గ్రామపంచాయతీలను బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వారు పరిశీలించారు. అలాగే గుండారం ఎస్సీ కాలనీలో పాఠశాల భవనం ఉండగా అది నిరూపకయోగంగా మారిందని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ గృహాలు ఇవ్వాలని చాలా ఇండ్లు బీదలై కూలిపోయే దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయులు లేక అంగన్వాడి పాఠశాలలు దయనీయంగా తయారయ్యాయని అన్నారు. పాతబడ్డ అంగన్వాడి పాఠశాలల పై పెచ్చులు ఊడి పడుతున్నాయని, దీంతో చిన్నారులకు గాయాలయ్యే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పెద్ద చెరువు కట్టకు పూర్తిగా బురద మయంగా మారిందని ఇది సమస్యగా మారిందని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో పి ఈ టి లేక అలాగే కంప్యూటర్లు లేక విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది అన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. అలాగే గ్రామాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ మరియు కాలువలు శుభ్రపరచాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తో పాటు మచ్చ గిరి రాము, దండే లక్ష్మీనారాయణ, మట్ట శంకర్, జంగాపల్లి అజయ్, కొంతకాని విశ్వతేజ, పెద్దపల్లి శ్యామ్, కొమ్ము శ్రీనివాస్, గుండు అంజి, పవన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద మహా అన్నదానం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో కమిటి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది. కాగా ప్రతి రోజు భక్తి శ్రద్ధలతో భగవంతున్ని పూజిస్తూ భజన పాటలు ఆలపిస్తున్నారు. వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం కార్యక్రమంలో యూత్ సభ్యులు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి కళోత్సవాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కళ ఉత్సవ్ 2025 లో భాగంగా జిల్లా వివిధ మండలాల్లో 12 అంశాల్లో జరిగిన పోటీలలో ఎంపిక చేసిన 200 మంది విద్యార్థిని విదార్థులు జిల్లా స్థాయిలో జరిగిన కళోత్సవ్ పోటీలకు ఎంపిక చేశారు.జిల్లా స్థాయిలో ఎంపిక కొరకు మూడు రోజులు జెడ్ పి హెచ్ ఎస్ ధరూర్ టీచర్స్ భవన్ లో పోటీలు నిర్వహించారు. వరుసగా మూడు రోజులు జరిగిన పోటీల లో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్డులను ఎంపిక చేసి రాష్ట స్థాయి పోటీలకు పంపనైనది.ఇట్టి పోటీలను జిల్లా విద్యాధికారి కి.రాము ప్రారంభించారు. విధ్యార్డుల్లో దాగి వున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ రాజేష్,మహేష్ ధరూర్ పీజీ హెచ్ ఎం అమర్ నాథ్ రెడ్డి పాలొన్నారు . వివిధ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అక్కినపెల్లి సతీష్,ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్,అల్లే లక్ష్మణ్ మండలోజు వేణు వ్యవహరించారు

## పోటీ తత్వాన్ని తట్టుకుంటున్న ఫోటో స్టూడియో యజమానులు

### - కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్

**సూర్య, సెంటినరీ కాలనీ**



నేడు కంప్యూటర్ యుగంలో ఫోటో స్టూడియో యజమానులు పోటీ తత్వాన్ని ఎదుర్కొంటున్నారని కమాన్ పూర్ ఎస్సై కొట్టు ప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో ఫోటో ల ధరల పట్టికను ఎస్సై కొట్టు ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫోటో స్టూడియో లకు మంచి లాభాలు చేకూరేవని అన్నారు. ప్రస్తుతం వారికి లాభాలు లేకుండా ఏదో కుటుంబా లను పోషించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండీ అనిల్ ప్రధాన కార్యదర్శి దబ్బేట సంతోష్, కోశాధికారి జంగిల్ పోశాలు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సంధ్య వేళ నాగరాజు,మాజీ అధ్యక్షుడు వడ్లకొండ తిరుపతి, మాజీ ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, పోల్దాసరి రమేష్,వడ్లకొండ సంపత్, గోస్కుల కుమార్, జంగపల్లి నాగరాజు, రాజ్ కుమార్,సాయి, శశి పాల్గొనడం జరిగింది.

## తల్లి పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి

**సూర్య ధర్మపురి:**



జిల్లా విద్యా శాఖ, అటవీ శాఖ, ధర్మపురి మున్సిపాలిటీ వారి సౌజన్యంతో ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో "ఏక్ పేడ్ మా కే నామ్" పేరుతో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాము, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్, మండల విద్యాధికారి సీతాలక్ష్మి, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు హాజరయ్యారు. తల్లి పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, చెట్లు లేకుంటే భవిష్యత్తు లో ఆక్సిజన్ కూడా కొనుక్కోవాల్సి వస్తుందని, తప్పనిసరిగా మన బాధ్యతగా చెట్లు నాటాలని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారు. తను చదువుకున్న ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా ఇంత గొప్ప కార్యక్రమంలో తాను జిల్లా అటవీ అధికారిగా పాల్గొనడం చాలా సంతోషకరమని అటవీశాఖ అధికారి రవి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అటవీశాఖ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## లండన్‌లో హరీష్ రావుకు స్వాగతం

**సూర్య బోయినపల్లి..**



విదేశీ పర్యటనలో భాగంగా యూకే లండన్ వెళ్లిన మాజీ మంత్రి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తన్నీరు హరీష్ రావును పలువురు జిల్లావాసులు లండన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావుకు బొకేలు అందించి స్వాగతం పలికారు. అనంతరం హరీష్ రావు వారిని ఆప్యా యంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. హరీష్ రావును కలిసిన వారిలో బోయినపల్లి కి చెందిన శ్రీమతి సహదేవ్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

**సూర్య, వీణవంక**



కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై నిరసనగా బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసనలో భాగంగా వీణవంక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద నుండి భారీ ర్యాలీగా తరలి వీణవంక బస్టాండ్ కూడలి వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ బాలకిషన్ రావు, ముసిపట్ల తిరుపతి రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, మాడ సాధవ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి లత లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసిఆర్ ని బధనం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోనివి సృష్టించి కమిషన్ల పేరిట కేసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేద్దామని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని, ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణ ప్రజల నుంచి కేసిఆర్ ని దూరం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. వ్యవసాయాన్ని దండగ అన్న నుంచి పండగల మార్చారని కొనియాడారు. కేసిఆర్ మీద ఎన్ని వీంక్వాయిరీలు వేసినా చివరకు న్యాయమే గెలుస్తుందని అన్నారు. ప్రభుత్వానికి కనీసం రైతులకు యూరియా ఇవ్వడం కూడా సాధ్యం కావడం లేదని అన్నారు. ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి రైతన్నలు క్యూ లైన్ లో నిలబడుతున్నారని, అభివృద్ధిపై పట్టు సాధించాలని, కానీ కేసిఆర్ పై భజన చేయడం సబబు కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కామిడి శ్రీనివాస్ రెడ్డి, మర్రి స్వామి, చెక్క బండి శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సత్య నారాయణ, నర్సయ్య, రాజ్ కుమార్, భానుచందర్, తాళ్లపల్లి మహేష్, హరిబాబు, కాసర్ల సుధాకర్, సంఘ సమ్మయ్య, వడ్డేపల్లి భూమయ్య, మధు, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలి

**- కొత్తపల్లి సత్యనారాయణ తెలంగాణ విశ్వకర్మ పరిషత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి**

**సూర్య చిగురుమామిడి**



తెలంగాణ ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కులగణన జరిపి దాని ఆధారంగానే రిజర్వేషన్ల ప్రక్రియను అసెంబ్లీలో ఆమోదం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. కేంద్ర ప్రభుత్వము బీసీల రిజర్వేషన్ కు కొర్రీలు పెడుతుంటే తెలంగాణలో ఉన్న ప్రతిపక్షాలు బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి. ప్రజలకు మంచి జరగాలనే చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్షంలో, ప్రతి పార్టీలో ఉన్న బీసీ నాయకులు బీసీల పక్షాన నిలబడి కొట్లాడాలి. పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని భావించే ప్రతిపక్ష పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని, మంచి సంస్కారాలతో, చిత్తశుద్ధితో చేసే రిజర్వేషన్ పనులకు అడ్డు చెప్పుకుంటూ బీసీ రిజర్వేషన్లకు వక్రీకరించకుండా బీసీలకు ద్రోహం చేసినవారిగా మిగిలిపోకండి ఇంత గొప్ప నిర్ణయము ఐదు సంవత్సరాల ప్రజాస్వామ్యంలో ప్రభుత్వము తీసుకోలేని ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నది అంటే తెలంగాణ ప్రజలు గర్వపడాలి, స్వాగతించాలి, గమనించవలసిన అనేక సంవత్సరాల నుండి కొన్ని పార్టీలు, కుల సంఘాలు, బీసీ సంఘాలు ఎన్నో పోరాటాలు చేసిన ప్రభుత్వము గుర్తించలేదు ఏది ఏమైనా మనలను గుర్తించిన వారే గొప్పవారు. ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు మంచి జరగడానికి ప్రయత్నం చేయండి 10 సంవత్సరాలు ఉద్యమాల పేరుతో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిన అవినీతి వీరులెవరో వారి మీద ఈ ప్రతాపం చూపండి. ఈనాటి నుండి బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న ప్రతి మనిషికి ప్రతి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరుకుంటున్నాను.

## ఘనంగా వైయస్ఆర్ వర్ధంతి వేడుకలు

**సూర్య మల్యాల**



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా సోనియా గాంధీ గుడి వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాయకులు వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి దార%శీ% ఆదిరెడ్డి వెల్మ లక్ష్మారెడ్డి మల్యాల సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నేరెళ్ల సతీష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి, తాళ్ల హరినాథ్ వీరబత్తిని ప్రసాద్, నాగులపేట సంజీవ్ , నులుగొండ సురేష్ , మల్లయ్య, నక్క అనిల్, తెడ్డు సురేష్, వీరబత్తిని పృధ్వీరాజ్, అనిల్, మండల సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సాయి, శంకర్ గౌడ్, రామగిరి మురళి, శంషుద్దీన్, సైదల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల సమావేశం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల సమావేశం మంగళవారం బీర్పూర్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సమావేశంలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడల తేదీలను నిర్ణయించడం జరిగింది. ఈ నెల 9 నుండి 11 వరకు బీర్పూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతాయి అని ఎంఈఓ శిరూప నాగభూషణం తెలిపినారు. ఈ నెల 9 రోజున బాలికల కోకో కబడ్డీ వాలీబాల్ అండర్ 14 ,17 బాలికలకు జరుగుతాయి. 10 రోజున అథ్లెటిక్స్ బాలబాలికలకు, 11 రోజున బాలుర కోకో కబడ్డీ వాలీబాల్ ఆటలు జరుగుతాయి. పాల్గొనే వారందరికీ భోజన వసతి ఉంటుంది. పాల్గొనే వారు 9వ తేదీ ఉదయం 9 గంటలకు బీర్పూర్ పాఠశాలలో రిపోర్ట్ చేయగలరు. . ఈ సమావేశంలో సంఘపట్ల మూర్తి జెడ్పిహెచ్ఎస్ బీర్పూర్ హెచ్ఎం, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ,కే సత్యరాజ్ హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్, కొల్వాయి, కన్వీనర్ సిహెచ్ లక్ష్మణ్ పిడి, పిడి మంజుల ధరణి, చంద్రశేఖర్ కే వేణు మధుసూదన్ చుక్కయ్య , పీఈటీలు మహేష్ మనోహర్ సంధ్య సుప్రియ పాల్గొన్నారు. ఏమైనా సలహాలు సూచనలు కావాలంటే లక్ష్మణ్ 9866991606 పిడి మంజుల ధరణి 9573385169 నెంబర్లకు కాల్ చేయగలరు అన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేయడం సిగ్గుచేటు

**సూర్య, వీణవంక**



కాళేశ్వరం పేరుతో సర్వం దోచుకున్న కేసిఆర్ కుటుంబ సభ్యులకు మద్దతుగా ధర్నాలు చేయటం సిగ్గుపడవలసిన విషయం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంపదనంతా ఆంధ్రావాళ్లు దోచుకెళ్తున్నారని ఉద్యమాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న మిగులు బడ్జెట్ తెలంగాణ రాష్ట్రాన్ని నిలువు దోపిడికి కంకణం కట్టుకొని కమిషన్ల కక్కుర్తి కోసం కాళేశ్వరం ప్రాజెక్టును అర్థం లేని ప్రదేశంలో, నాణ్యతను తుంగలో తొక్కి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వలన తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ తగిలిందనే నగ్నసత్యం కళ్ళ ముందు కనబడుతున్నదని ఆరోపించారు. కేసిఆర్ కడుపున పుట్టిన తన సొంత కూతురు కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో నిలువు దోపిడీ చేశారని చాటి చెబుతున్న విషయం బిఆర్ఎస్ నాయకులకు వినబడటం లేదా అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పని చేసిన ఇంజనీర్లే వందల, వేల కోట్లు తిన్నట్టు ఏసిబి దాడుల్లో బయటపడిన విషయం టిఆర్ఎస్ నాయకులకు తెలియదా అని అన్నారు. కాళేశ్వరం కేసు సిబిఐ కి అప్పగించడం పై ధర్నాలు చేయడంలో అర్థం లేదని, బిఆర్ఎస్ నాయకులు నిజమైన తెలంగాణ వాదులు అయితే కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్ కుటుంబం మింగిన సొమ్మంతా కక్కించడం కోసం ధర్నాలు చేయాలని ఆయన సూచించారు.

## బీర్పూర్ లో 17738 మంది ఓటర్లు

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం లోని 17 గ్రామ పంచాయతీ లలో 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ఫైనల్ ఓటర్ల జాబితా వార్డు వారిగా ఫైనల్ పోలింగ్ కేంద్రాల జాబితా పబ్లికేషన్ చేయడం జరిగినది. మొత్తం ఓటర్లు 17738, ఇందులో పురుషులు 8472, స్త్రీలు 9266. కాగా మొత్తం పోలింగ్ కేంద్రాలు 136, 100 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు: 63 101 నుండి 200 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు: 34, 201 నుండి 400 వరకు ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలు: 39

## యూరియా కోసం రైతన్నలు మహాధర్నా, రాస్తారోకో

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని శ్రీరాముల పేట, కొండపాక, పోతిరెడ్డి పల్లి, హిమ్మత్ నగర్, రెడ్డిపల్లి, కోర్కల్ గ్రామాల రైతుల పంటలకు యూరియా బస్తాలు అందలేక నష్టపోతున్న రైతులకు మద్దతుగా పార్టీలకతీతంగా శ్రీరాముల పేటలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పంటలు పండించే రైతన్నలు యూరియా కోసం ఎదురుచూస్తున్న సకాలంలో యూరియా అందించక ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని, ప్రభుత్వ పోకడలకు నిరసనగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు అవసరమయ్యే యూరియాను తక్షణమే ప్రభుత్వం సరఫరా చేయాలని, లేనియెడల పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గెల్లు మల్లయ్య యాదవ్, బొబ్బల సమ్మిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సమ్మయ్య, సంపత్, రమేష్, శ్రీనివాస్, గ్రామాల రైతులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**- ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**



ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. మంగళవారం వల్భాపూర్ గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి అనంతరం గ్రామంలో ఉన్నటువంటి చెరువులను పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వీణవంక మండలంలోని పలు నిమజ్జనం ప్రదేశాలలో తగిన ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కామిడి శ్రీపతి రెడ్డి, పోరెడ్డి తిరుపతి రెడ్డి, నాంపల్లి కుమారస్వామి, తాళ్లపల్లి ఐలయ్య, వెంకట్, రాములు, కామిడి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

**సూర్య ఎండపల్లి**

కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు పైన కుట్రలు చేస్తూ కెసిఆర్ ని, బిఆర్ ఎస్ పార్టీని బద్నాం చేయాలనే పార్టీ కుటిల ప్రయత్నాన్ని తిప్పికొ డుతూ బీ ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద రహదారి పైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు, దీనితో రోడ్డు కు ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా పోలీసుల రంగ ప్రవేశం తో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియోల బంద్ విజయవంతం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఫోటో స్టూడియోల బంద్ విజయవంతమైందని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ లు అన్నారు. మంగళవారం నూతన రేట్ల అమలుకై జిల్లా వ్యాప్తంగా ఫోటో స్టూడియో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ పెరిగిన ముడి సరుకుల ధరలు, ఫోటో స్టూడియోల నిర్వహణ భారం కారణంగా నూతన రేట్ల అమలు కొరకు జిల్లా వ్యాప్తంగా ఫోటో స్టూడియోలు, కలర్ ల్యాబ్ లు, ఫోటోగ్రఫీ అనుబంధ రంగాల సంస్థలు బంద్ లో పాల్గొన్నాయని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు సహకరించిన స్థానిక అసోసియేషన్ నాయకులకు,కలర్ ల్యాబ్ ల యజమానులకు,ఫోటో స్టూడియోల నిర్వహకులకు, ఫోటోగ్రఫీ అనుబంధ రంగ సంస్థలకు, ఫోటోగ్రాఫర్లకు జిల్లా కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ రేవంత్ రెడ్డి..

## - సుంకేశుల,ఎస్ఎల్బిసి,పోలరంపై కమీషన్ లు ఉండవా..?

## - కాళేశ్వరం రెండు పిల్లర్లు కుంగితే కమిషనా.? - బీఆర్ఎస్ నాయకులు.

**సూర్య, మెట్‌పల్లి:-**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నాడని. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల క్షేమాన్ని ఆలోచించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో కేవలం రెండు పిల్లర్లకు బీటలుబాస్తే కెసిఆర్ ను అబాసుపాలు చేయడానికి కమిషన్ వేశాడని.సుంకేశుల,ఎస్ఎల్బిసి,పోలరంపై కమీషన్ ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఆదేశాల మేరకు మెట్‌పల్లి పట్టణ,మండల నాయకుల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ జాతీయ రహదారిపైనిరశన తెలిపారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నలుమూలలకు నీళ్లు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ఆలోచన చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసిన కేసీఆర్ ను బద్నాం చేయాలని దురుద్దేశంతో చేస్తున్న ప్రయత్నంలో భాగంగా. రకరకాల కారణాలతో ఒక ఫేక్ కమీషనర్ కూడా ఏర్పాటు చేసి బిజెపి,కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని,కెసిఆర్ నీ ఏదో రకంగా ఇబ్బంది పెట్టాలని , దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును కేంద్రంగా చేసుకొని,తెలంగాణ ప్రజల యొక్క జీవనాధారం కాళేశ్వరం ప్రాజెక్టు ను నిర్వీర్యం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కంకణం కట్టుకున్నారని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలన చేయడానికి చేతకావడం లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలపై ప్రజల దృష్టిని మరల్చడం కోసం కాళేశ్వరం ప్రాజెక్టు ముచ్చటను తెరపైకి తీసుకు వచ్చారన్నారు. రెండు రోజుల శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టు పై చర్చ పెడితే ఆ చర్చలో మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా ముఖ్యమంత్రి, మంత్రుల దగ్గర సమాధానం లేదని అన్నారు. శాసన సభ సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రజల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దొంగ నాటకాలు తేటతెల్లం అయిపోయిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు నిర్మాణం జరిగింది, ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఎన్ని లక్షల ఎకరాలకు,ఎంత మంది రైతులకు ప్రయోజనం జరిగిందనే విషయాలు సభ లో స్పష్టంగా వివరించారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, నాయకులు సత్యనారాయణ, ఒజ్జల శ్రీనివాస్, ఆకుల ప్రవీణ్ పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.

## మరపురాని మహానేత వైఎస్ఆర్

### - కోనరావుపేట లో ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా

**సూర్య, కోనరావుపేట**



మరపురాని మహానేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో మండల శాఖ ఆధ్వర్యంలో వైఎస్సార్ 16 వ వర్ధంతి సందర్బంగా అయన చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ.... మాజీ సీఎం వైయస్సార్ పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. రైతులకు ఉచిత కరెంటు రుణమాఫీ పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు ఇందిరమ్మ ఇండ్లు పేద విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్ మెంట్, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి చందనగిరి గోపాల్, యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు వెంగల వెంకన్న,మందాల లింబయ్య, అజీమ్ పాషా, ప్రభాకర్ రెడ్డి, ,పాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్, అతికం శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాకాల వినయ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు వెంకటేష్ సీనియర్ నాయకులు షేక్ రషీద్, సదానందం, రాస రవి, అవధూత శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ వర్ధంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం, స్వర్గీయ వైయస్ఆర్ 16 వ వర్ధంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బోర్నపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వైయస్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్ రాష్ట్రంలో చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను వారు స్మరించారు. ఆరోగ్యశ్రీ 108 ఫీజు రియంబర్స్ మెంట్ లాంటి అనేక పథకాలు నేటికి అమలు జరుగుతున్నాయని వారన్నారు. ఆయన చేసిన సేవలు ఎవరు మర్చిపోరని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము

### - రాష్ట్ర కార్యదర్శి మూల విజయ రెడ్డి

**సూర్య-గోదావరిఖని:**

బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సస్పెన్షన్ బాధాకరమే అయినా, పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మూల విజయ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఉంటే ఎంత, పోతే ఎంత అని కవిత మాట్లాడడం బాధగా అనిపించిందని, అలా మాట్లాడడం సరికాదని అన్నారు. పార్టీ కార్యకర్తల నిర్ణయం, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని, పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడినా చర్యలు తప్పవని చెప్పారు. కవిత వ్యాఖ్యల వెనుక కాంగ్రెస్ పార్టీ ఉందని, కల్వకుంట్ల కుటుంబాన్ని చీల్చాలని కాంగ్రెస్ కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రాంతీయ పార్టీలను చీల్చి వారి కుటుంబాలలో చిచ్చుపెట్టడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరూ కవిత సస్పెండ్ ను స్వాగతిస్తున్నారని చెప్పారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికైనా వెనుకాడని కేసీఆర్, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడని తెలంగాణ సమాజం ఆయన వెంట నడవాలని విజయ రెడ్డి కోరారు.మూల విజయ రెడ్డి వెంట మహిళా నాయకురాలు శాంతలక్ష్మి, ఆరె లక్ష్మి ఉన్నారు.

## గణపయ్యకు విశేష పూజలు

**సూర్య, మెట్‌పల్లి**



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్యులు పట్టణంలోని వాసవి గార్డెన్ లో ప్రతిష్టించిన వెండి వినాయక విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆద్వర్యంలో రక్తచందన అభిషేకం, సువర్ణ పుష్పార్చన, పత్రాలతో అభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించి. చండీ హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి లక్ష్మీ, పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు సంతోషిని, దొంతుల లక్ష్మీనారాయణ రాజమణి, దొంతుల సంతోష్ స్వాతి, మంచాల రాజేష్ నవిత, కొత్త నవీన్ సమత, చిలిమిల్లి శ్రీనివాస్ సురేఖ దంపతులు పాల్గొన్నారు.

## ముప్పిరి తోటలో టి బి నిర్ములన శిబిరం

**సూర్య, ఎలిగేడు**



టీ బి ముక్త భారత్ అభ్యాన్‌లో భాగంగా గురువారం దూళికట్టలో టీ బీ నిర్మూలన క్యాంపును నిర్వహించినట్లు పి హెచ్ సి వైద్యులు నిస్సి క్రిస్టిన తెలిపారు. ఈ వ్యాధిపై పలువురికి అవగాహన కల్పించి 141 మందికి ఎక్సరే పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సిందూర, సూపర్ వైజర్ లు సురేందర్, నాగమణి, లక్ష్మన్, ఎ ఎన్ ఎం లత, సెంటర్ శిరీష,ఆశాలు సంధ్య, శారద,కళావతితదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న కరీంనగర్ లో సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**సూర్య, కరీంనగర్**



భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ,నల్గొండ మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి సంస్కరణ సభను ఈ నెల 4వ తేదీన కరీంనగర్ లోని ఫిల్మ్ భవన్ లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంస్కరణ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వుట్కూరి నరేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ్ రెడ్డి లు హాజరవుతున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. సంస్మరణ సభను విజయవంతం చేయడం కోసం జిల్లాలోని సిపిఐ నాయకులు, కార్యకర్తలు,ప్రజా సంఘాల నాయకులు,వామపక్ష,అభ్యుదయ వాదులు హాజరుకావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ నాయకుల ధర్నా,రాస్తారోకో

**సూర్య,రాయికల్**



కాళేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు నిరసనగా గాను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాయికల్ మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి రాయికల్ మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం వద్ద కార్యకర్తలు నిరసన తెలిపారు. అనంతరం ధర్నా చేపట్టారు.దీంతో వాహనాల రాక పోకలకు అంతరాయం ఏర్పడింది.దీనితో పోలీసులు వచ్చి ధర్నా భగ్నం చేయడంతో తెలంగాణా తల్లి విగ్రహం వద్దకు ర్యాలిగా వెళ్లి పూలమాల వేసి కాళేశ్వరం నీళ్లతో జలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలిగేటి అనిల్ కుమార్, మండల కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు,మైనార్టి అధ్యక్షులు చాంద్ పాషా,మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సత్యనారాయణ,కన్నక మహేందర్,నాయకులు ఎలుగందుల లింగం గౌడ్ , పోతనేని రాజేందర్ గౌడ్, డా.రఘునాధ్ ,రమాపతిరావు,ప్రశాంత్ రావు, నీలి రమేష్ , సుతారి తిరుపతి,సంతోష్ రావు, సత్యం గౌడ్, శివనీతి గంగారెడ్డి , తలారి బాబ్లు , రాంప్రసాద్ ,భానవత్ వెంకటేష్ , శ్రీనివాస్ రావు ,భూక్య లక్ష్మి, దారవత్ శ్రీను, భూక్యశంకర్ నాయక్,అలుపట్ల లక్ష్మణ్ , సింగిరెడ్డి జలపతి రెడ్డి, ఆకుల నరేష్, దువ్వక సురేష్, భూపతి హరీష్,అంబల్ల రాంరెడ్డి, బేతి లక్ష్మరెడ్డి ,రాజనర్సయ్య, రవీందరరావు, నర్సింగరావు , పెండెం గణేష్ ,నర్సయ్య,వినోద్, మహేష్ , రాంచంద్రం , నరేష్, ముత్యపు రాజు, అరికెల్ల రాజు, లింగన్న,గంగాధర్, నాగరాజు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందుబాటులోకి నానో యూరియా ప్లస్

**సూర్య, ఎలిగేడు**



రైతులకు నానో యూరియా ప్లస్ అందుబాటులో ఉన్నాయని ఉమాపతి తెలిపారు. ఎలిగేడు మండలంలో సన్న రకాలు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయబడుతున్నాయన్నారు. ప్రస్తుతం వరి పంటకి ఎరువులు రెండోదఫాగా వేయడం జరుగుతున్నదన్నారు. ఇందులో చవకగా దొరికే యూరియాను రైతులు మోతాదుకు మించి వినియోగిస్తున్నారని తెలిపారు. యూరియా చల్లడం వల్ల వెను వెంబడే నేలలో కానీ/ నీటిలోగానే /గాలిలో గాని కలిసి మొక్కకు అందకుండా వృధా అవుతుందని, ప్రస్తుత పరిస్థితులలో నానో యూరియా ప్లస్ ని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి రూ. 250లకే దొరికే నానో యూరియా ప్లస్ ని రూ.150లకే రైతులకు అందజేయడానికి ఒప్పించడం జరిగిందన్నారు. రైతులు ఒక ఎకరానికి బాటిలన్నర పురుగుమందులతో కలిపి పిచికారి చేసుకుంటే దాదాపు 20 రోజుల వరకు మొక్కలకు నత్రజని అందుని చెప్పారు. రైతులకు అవగాహన కల్పించి నానో యూరియా ప్లస్ ని రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి వృధా జరగదని అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు. ఈ బాటిల్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎలిగేడు, దులికట్ట,ప్రైవేట్ షాపుల నందు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇట్టి అవకాశాన్ని సమయం వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీదే హవా

**సూర్య, సెంటినరీ కాలనీ**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కమాన్ పూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా కార్యకర్తలు నాయకులు, కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ అన్నారు మంగళవారం మండలంలోని రొంపికుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లోకి రావడం కోసం అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు. 6 గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 420 హామీలు అమలు చేస్తామని వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఇప్పటికీ ప్రజలకు అందుతున్నాయని, కొత్తగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందేమీ లేదని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కమాన్ పూర్ మండలం లోని రొంపికుంట గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్ల ఫెయిలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న సందర్భంగా పార్టీలకు అతీతంగా ఇండ్లను ఇవ్వాలని, అర్హులందరికీ ఇండ్లను అందేలా చూడాలని, అభివృద్ధి పై కృషిచేయాలనీ డిమాండ్ చేసారు. రైతుల యూరియా కోసం ఆనాటి రోజులు కాంగ్రెస్ నాయకులు తీసుకొచ్చారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వున్ననాడు పుట్ట మధు రోడ్లు, భవనాలు, కమ్యూనిటీ హాల్స్, అనేక అభివృద్ధి పనులు చేసారని అన్నారు. రొంపికుంట సమస్యలపై కమాన్ పూర్ అధికారులను మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తాటికొండ శంకర్, కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, కమాన్ పూర్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, కమాన్ పూర్ మాజీ వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్లు పోల్దాసరి సాయికుమార్, జాబు సతీష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొయ్యడ రవి తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరంపై సిబిఐ ఎంక్వయిరీ కోరడం పట్ల నిరసన

### - బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

అసెంబ్లీలో కెసిఆర్ పై తప్పుడు నిందలు వేసి కాళేశ్వరం పై రేవంత్ రెడ్డి సిబిఐ ఎంక్వయిరీ కోరడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యం లో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం కెసిఆర్ పై అక్కస్సు తో పిసిగోష్ కమిషన్ (పిసిసి కమీషన్)తో కాలేశ్వరం ప్రాజెక్టుపై దురుద్దేశపరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించి అసెంబ్లీలో కెసిఆర్ పై తప్పుడు నిందలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు,సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి,ఫ్యాక్స్ చైర్మన్, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ చీటి లక్ష్మణ్ రావు, సీనియర్ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ సుభాష్, రమేష్ గౌడ్, నరసింహ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, మాజీ ఎంపిటిసి పందిర్ల నాగరాణి, మురళీమోహన్, గుండాడి వెంకట్ రెడ్డి, నర్సగౌడ్, బాల్ రెడ్డి, హాసన్, సీత్య నాయక్ సీనియర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రశాంత్ లు మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో చదువు కునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని, బాలికల ఎస్సీ ఎస్ఎంఎస్ కాలేజ్ హాస్టల్ లో వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యుడు ఆదిత్య నాయకులు నరేష్,అభి, అక్షయ, శ్రావ్య, మానస విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమ పితామహుడు వైఎస్ రాజశేఖరరెడ్డి

**సూర్య, ఇల్లందకుంట**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని, ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని , 1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా, ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. వైయస్సార్ పీపుల్స్ లీడర్"గా పేరుగాంచారని, జనహక్కులకోసం అతను నియమించిన విధానం, ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండటం ప్రజాదరణకు పునాది వేసిందన్నారు. 1999%-%2004 లో ఆంధ్రప్రదేశ్ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఎంతో చురుకైన పాత్ర పోషించి పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారున్నారు. 2004లో మొదటి సారి సీఎంగా బాధ్యత తీసుకున్నారని, ఈ సమయంలో "పాదయాత్ర" ద్వారా తెలుసుకున్న ప్రజా సమస్యలపై ఆయన దృష్టి సారించారున్నారు. ప్రజా సంక్షేమం పట్ల ఆయన నిబద్ధతతో, అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి ప్రజా బంధువు అయ్యారన్నారు. అందులో భాగంగానే రైతుల సంక్షేమం వంటి పథకాలతో ప్రజాసేవకు ప్రాధాన్యత ఇచ్చారున్నారు. ఫ్రీ ఎలక్ట్రిసిటీ (రైతులకు మొదటే రోజు నుంచి), "రాజీవ్ ఆరోగ్యశ్రీ" మెడికల్ స్కీం, ఇందిరమ్మ హౌసింగ్, పింఛన్ల పెంపు, ఫీ రీయంబర్స్మెంట్, 108, మొదలైన పలు గొప్ప సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని కొనియాడారు. ఎంతో గొప్పగా సంక్షేమాన్ని అందించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, పీపుల్స్ లీడర్ గా గుర్తింపు పొందిన ఆ మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం అందరికీ ఆదర్శమని, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి , గూడపు సారంగపాణి, కనుమల్ల సంపత్ ఎక్కేటి సంజీవరెడ్డి, కనుమల్ల రామకృష్ణ, వంగ రామకృష్ణ, పెద్ది శివకుమార్, గుడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో గౌడ సంఘం భవనంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మనోహర్ గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ఏనుగందుల శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బండి ప్రవీణ్ గౌడ్,ఉపాధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ గౌడ్ ,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం

### - బీఆర్ఎస్ నాయకులు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై నిరసనగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్య ంలో పార్టీ కార్యకర్తలతో కలిసి వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రధాని రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్, అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడు తూ... కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని కుట్రపూరితంగా కేసీఆర్ ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన కాళేశ్వరం ప్రాజెక్టుపై లేనిపోనివి సృష్టించి ఘోష్ కమిషన్ల పేరిట కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేద్దామని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు.ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణ ప్రజల నుంచి కేసీఆర్‌ను దూరం చేయడం ఎవరి తరం కాదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం మీద వేసింది బీసీ ఘోష్ కమిషన్ కాదని పీసీసీ కమిషన్ అని అన్నారు. ప్రభుత్వానికి కనీసం రైతులకు యూరియా ఇవ్వడం కూడా సాధ్యం కావడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ నాయక్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం ,మాజీ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా ,మాజీ ఉపసర్పంచ్ రవి, మాజీ మండల అధ్యక్షుడు శ్రీరాం నాయక్ ,ఉస్మాన్, అజయ్ ,దేవరాజు ,రఫీ, రవి, నాగేశ్వరరావు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర నాయకులు దుగ్యాల జన్మదిన వేడుకలు



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి మండలం దేవునిపల్లి శ్రీలక్ష్మీనంబులాద్రి నారసింహస్వామి దేవాలయంలో అర్చనలు చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, రాష్ట్రం సస్యశ్యామలం కావాలని రైతులు, విద్యార్థులకోసం బాసర నుండి శ్రీశైలం వరకు తెలంగాణ సస్యశ్యామల యాత్ర చేపట్టి విద్యార్థి నాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యార్థి, యువ నాయకునిగా అనేకమంది సాధారణ కార్యకర్తలను అసాధారణ నాయకులుగా తీర్చిదిద్దిన నేతగా నిలిచారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షునిగా, బిజెపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, వొల్లె తిరుపతి యాదవ్, పడాల శ్రీధర్, ముంజ రాజేంద్రప్రసాద్, చిలుక తిరుపతి, శ్రీనివాస్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**సూర్య సారంగాపూర్**



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోన రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఆశాది హరీష్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్,కట్ట ఆదర్శ్,నల్లా రామ్,గడ్డం మహిపాల్ రెడ్డి, భూక్య శ్రీనివాస్, సత్యం రెడ్డి మానాల వెంకటరమణ, కొక్కు గంగారం ,మానిక గంగారాజ్యం బేర మహేష్ ,గంగారెడ్డి, సుధాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులతో అధికారుల స్ట్రక్చర్డ్ సమావేశం

## - కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసిన అరెల్లి పోశం

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ లోని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయుసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో రామగుండం ఏరియా-1 అధికారులు ఏరియా స్థాయి స్ట్రక్చర్డ్ సమావేశం నిర్వహించారు. ఇంచార్జ్ ఎస్.ఓ.టు జిఎం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గత నెలలో స్ట్రక్చర్డ్ సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు, ఇంకా పరిష్కారం కానీ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి అరెల్లి పోశం ఆయా బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిడికె-1, 2, 2ఏ, 11 ఇంక్లయిన్ భూగర్భ గనుల్లో పనిచేస్తున్న సపోర్ట్ మెన్ లు రూఫ్ బోల్టర్లతో సపోర్ట్ పనులు చేయడం జరుగుతుందని, ఒక పని స్థలం నుండి ఇంకో పని స్థలానికి మార్చడం వల్ల సపోర్ట్ మెన్ కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, సపోర్టు పూర్తిస్థాయిలో చేయలేకపోతున్నారని తెలిపారు. రూఫ్ బోల్టర్ కు ఉన్న కేబుల్స్ రేస్ సైడీ లకు ఇనుప ఉక్కులు వేసి వాటిపైన కేబులు ఉండాలని, ప్రతి పని స్థలంలో కేబుల్ ఉండేలా చూడాలని, కేవలం రూఫ్ బోల్టరు మాత్రమే తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని గుర్తింపు సంఘం నాయకులు అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ గనుల్లో పనిచేస్తున్న కార్మికులు పని స్థలాల్లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో వారికి అనారోగ్య సమస్యలైన నడుము పట్టుకున్న వారికి అక్కడే ఉన్న సర్దార్ రిపోర్టు రాసి హాస్పిటల్ పంపించడం జరుగుతుందని, ఇద్దరు కార్మికులు



ఆసుపత్రిలో చికిత్స పొందిన సమయానికి వేతనం చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని చెప్పారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న సిబ్బంది హెపటైటిస్ 'బి' వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉండగా యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రశ్నించారు. జిడికె-2 ఇంక్లైన్ లో సర్ఫేస్ నుండి మ్యాన్ రైడింగ్ పైన ఉన్న పాత స్లాబ్ హైట్ తక్కువ ఉండడంతో మ్యాన్ రైడింగ్ మోటారుకు సరైన గాలి తగలడం లేదని, ఎత్తు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిడికె-1, 3 ఇంక్లైన్ లో 49 లెవెల్ లో ఉన్న బంకర్ ని మళ్లీ తిరిగి ప్రారంభించాలని, బెల్టు మెయింటెనెన్స్ కొరకు నిపుణులైన ఫిట్టర్ ను నియమించి, మ్యాన్ రైడింగ్ చైర్ కార్ ను సర్ఫేస్ వరకు వచ్చే విధంగా చూడాలని చెప్పారు. దోమల నివారణకు కార్మికులు వారి కుటుంబాలు నివసించే ప్రతి కాలనీలో దోమల మందు పిచికారిని నెలలో రెండు నుండి మూడు సార్లు చేసే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్స్ ప్లోరేషన్ డిపార్ట్ మెంట్ లో ఆటో ఎలక్ట్రిషియన్ లేదని వెంటనే అతని నియమించాలని, ఫోర్ మెన్ చార్జ్ హ్యాండ్ ను ఏర్పాటు చేయాలని, రిగ్ మెన్ లను యాక్టింగ్ ఫిట్టర్ గా సేవలు పొందుతున్నందున వారికి ఫిట్టర్ డిజిగ్నేషన్ ఇవ్వాలని చెప్పారు. గతంలో డి గ్రేడ్ ఉన్న ఫిట్టర్ ను రిగ్ మెన్ గా మార్చారని తిరిగి ఫిట్టర్ గా మార్చాలని సూచించారు. జిడికె-11వ ఇంక్లైన్ లో ఫ్యాన్ హౌజ్ కు కాంపౌండ్ వాల్ లేదని, ఉన్న ఇనుప ఫెన్సింగ్ సరిగా లేకపోవడం ద్వారా వెంటనే కొత్త ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. గని పై మూడు ఫ్యాన్లు ను నిర్వహించే ఆపరేటర్ ఒక్కడే ఉండడం ద్వా రా అతను ఇబ్బంది పడే పరిస్థితిలో ఉన్నాయని, మరొక ఆపరేటర్ ను ఇక్కడ నియమించాలని, లేకుంటే ఉన్న ఆపరేటర్ కు ఐదవ క్యాటగిరి వేతనం చెల్లించాలని సూచించారు. గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన నాటి నుండి ఇప్పటి వరకు సివిల్ డిపార్ట్మెంట్ లో వర్క్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయలేదని, వెంటనే ఆ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకుఏడు సంవత్సరాల నుండి సి.ఎం.పి.ఎఫ్ చిట్టీలు ఇవ్వ డం లేదని వెంటనే వాటిని ఇప్పించాలని నాయకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఇంకా ఈ సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ అరెల్లి పోశం, నాయకులు రంగు శ్రీను, మహేష్, అశోక్, వెంకట రెడ్డి, సిద్దమల్ల రాజు, మల్లిఖార్జున్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, అధికారులు ఆంజనేయులు, రమేష్, జితేందర్ సింగ్, అంబిక, వసంత కుమార్, వేణు, హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పెంచాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవో ఏఈ, డి ఈ లు మండల స్పెషల్ అధికారులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి కావాలి. అమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద ఇల్లు నిర్మించుకునే ప్రతి ఇంటికి 100% సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఇసుక, ఇటుక కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారు



లకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు. మండల అధికారులతో మున్సిపల్ అధికారులు నియోజకవర్గం స్పెషలాఫీసర్లు మండల క్లస్టర్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. చినగడుగులోపు వారి వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారిగా గృహ నిర్మాణాల సామాగ్రి ఇసుక ఇటుక కంకర కావలసిన వాటిపై తక్కువ ధరలకు ఇప్పించాలని సూచించారు. జగిత్యాల నియోజకవర్గంలోని అంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం పెంచే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవోలు జగిత్యాల కోరుట్ల మెట్పల్లి, జిల్లా హౌసింగ్ పీడి ప్రసాద్, హౌసింగ్ డిఈ హౌసింగ్ భాస్కర్ మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎంపీడీవోలు , మండల క్లాస్టర్ అధికారులు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పై సిబిఐ ఎంక్వయిరీని నిరసిస్తూ బిఆర్ఎస్ నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ స్వప్నికుడు కెసిఆర్ ను బదనాం చేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ ఎంక్వైరీ వేయడాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి నాయకులు నల్ల జెండాలతో ధర్నా చేపట్టారు.భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా టెక్స్టైల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ కేసీఆర్ ను బదనాం చేసేందుకు సిబిఐ ఎంక్వయిరీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం నాటకమాడుతుందని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కేసిఆర్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మండుటెండల్లో వేల ఎకరాలకు నీళ్ళు అందించి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అని దానిలో అవినీతి జరిగిందని ఎంక్వయిరీ వేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.ఎన్ని ఎంక్వయిరీలు చేపట్టిన కేసీఆర్ కడిగిన ముత్యమువలే బయటకు వస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చీటీ నర్సింగ రావు,బొల్లి రామ్మోహన్,దారుణం లక్ష్మీనారాయణ,కుంభాల మల్లారెడ్డి,కల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకునికి ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ సుభాష్ యూత్ ఆధ్వర్యంలో పలువురిని మంగళవారం ఘనంగా సన్మానించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో సుభాష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సగర సంగం అధ్యక్షుడు రేవల్లి శంకర్ ను సుభాష్ యూత్ అధ్యక్షుడు రేవల్లి శివ లను అలాగే ఉపాధ్యక్షుడు విజయ్ లను గణపతి సన్నిధానంలో కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రామ్ చరణ్ గౌడ్, గట్టు సతీష్,రేవల్లి మొండయ్య, పొన్నం సతీష్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలకు నివారించి అంత్యోదయ కార్డులను,పావలా వడ్డీ రుణాలను అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.అలాంటి నాయకుని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనించి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,కత్తెర దేవదాస్, ఆకునూరి బాలరాజు,ఆడెపు చంద్రకళ,సూర దేవరాజు,బోప్ప దేవయ్య,రాగుల జగన్,కల్లూరి చందన,గోనే శరణ్య,రాపల్లి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# 51 రకాల ప్రసాదాలతో గణపతి దేవునికి మహా నైవేద్యం

**సూర్య బోయినపల్లి..**



మండల కేంద్రంలో కృష్ణానగర్ గణపతి మండపంలో మంగళవారం 51 రకాల ప్రసాదాలతో గణపతి దేవునికి మహా నైవేద్యం సమర్పించిన మహిళలు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి దేవునికి ప్రతిరోజు ఒక కార్యక్రమం చేస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నా భక్తులు. మంగళవారం మహిళలు 51 రకాల ప్రసాదలతో గణపతికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. కృష్ణానగర్ భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహదేవ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**సూర్య సారంగపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో గల వినాయక మండపం వద్ద మహదేవ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంద్ర రామచంద్రారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చేకుట శేఖర్ యాదవ్, యూత్ సభ్యులు చేకుట మోహన్ యాదవ్, దుర్గం రాజు, శివరాత్రి శేఖర్, సుర గణేష్ , అల్లపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఓటర్ల జాబితా ప్రదర్శన

**సూర్య సారంగపూర్**



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ వార్డుల వారిగా ఓటర్ల తుది జాబితాను ఎంపీడీవో చౌడారపు గంగాధర్ ప్రదర్శించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు గ్రామపంచాయతీ, వార్డుల వారిగా మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీలలో ఓటర్ల తుది జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కృష్ణారెడ్డి పంచాయతీ కార్యదర్శులు సర్వ శ్రేష్ట, సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

### వేములవాడ ప్రాంతంతో

# వైఎస్సార్‌ది విడదీయని అనుబంధం

## - ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువనివి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైస్ రాజశేఖర్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని గాయం అన్నారు. దివంగత మహా నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈతరం యువత వారి ఆలోచన విధానాలు నేర్చుకోవాలి అని, ఇచ్చిన మాటకు కట్టుబడే నైజాం ఆయనది అన్నారు. పేద ప్రజల కన్నీళ్లు తుడిచిన మహోన్నత వ్యక్తి అని, ఆనాడు ఇదే రోజు వారు మరణిస్తే రాష్ట్రంలోని ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారని, మన ప్రాంతంతో ఆయనికి విడదీయరాని అనుబంధం ఉందన్నారు. అనాడు ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు ఉపయోగపడే అనేక పథకాలను అందించారని, రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రిగా చేయాలనీ వారు సంకల్పించారు. 2005లో మన ప్రాంతంలో ఎత్తిపోతల పథకం కోసం అంకురార్పణ చేశారని, మల్యాల గ్రామంలో ప్రజా పతం సభలో 1737 కోట్లతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి రుద్రంగి కలికొట చేరవు వరకు ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారన్నారు. అనాడు మల్యాల గ్రామంలో శంకుస్థాపన ల జాతర చేశారని, ఆనాడే చందుర్తి చెరువు, ఫాజుల్ నగర్ రిజర్వాయర్, రుద్రంగి నాగారం రిజర్వాయర్, పూర్తిచేయడం జరిగిందన్నారు. వేములవాడలో 9 కోట్లతో ఎంఎండీ నుండి నాంపల్లి వరకూ నీరు అందించారని, రాజన్న భక్తులకు వేములవాడ ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. మన ప్రాంతంలో ఏకకాలంలో నాలుగు జూనియర్ కళాశాల మంజూరు చేశారు అని, అగ్రహారలో సైన్స్ వింగ్ లు కార్పస్ ఫండ్ లేకున్నా ఏర్పాట్లు చేశారన్నారు. మళ్ళీ నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో 10 కోట్లతో బాలికల హాస్టల్ మంజూరు అయ్యిందని, మన ప్రాంతంలో ఆనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. ఎందరో పేద కుటుంబాలకు అనెక పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారని, ఫీజు రీయింబర్స్మెంట్, అరోగ్య శ్రీ,108 అంబులెన్స్ వంటి ఎన్నో చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలను అమ చేశారన్నారు. రైతులకు ఉచిత విద్యుత్,కోనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, వారి బాటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరకాల కోరిక రాహుల్ గాంధీ ప్రధానమంత్రి చేయడే లక్ష్యంగా పని చేయాలని, వారు ఎక్కడ ఉన్నా వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**సూర్య తంగళ్లపల్లి**



మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐ విచారణ కోరడంతో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ వద్ద మూడు పిల్లర్లు కుంగాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలైనా వాటిని రిపేర్ చేయకుండా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై కక్షతో రాజకీయంగా కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్ ఎలాంటి అవినీతి జరిగిందని నిరూపించలేకపోయిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయంగా ఏమి చేయాలో అర్థం కాక సిబిఐ విచారణ అడిగాడని,సిబిఐ అంటే చంద్రబాబు భారతీయ జనతా పార్టీ ఇండియన్ కాంగ్రెస్ ఈ మూడు కలిపి ఒక కపట నాటకం ఆడుతున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టులో ఎలాంటి అవినీతి జరగలేదని, ఏ ఎంక్వయిరీ వేసుకున్న కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు మాట్లాడుతూ కేవలం మూడున్నర సంవత్సరాలలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రైతులకు నీరు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, కేవలం పిల్లర్లు కుంగితే వాటిని రిపేరు చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఏదో అవినీతి చేసిందని మాట్లాడడం మంచి పద్ధతి కాదని, అసెంబ్లీ వారం పది రోజులు జరగాల్సిన అసెంబ్లీని రెండు రోజులలో ముగించడం, అసెంబ్లీలో ఉత్తంకుమార్ ఉత్త మాటలు మాట్లాడాడని, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎలాంటి అవగాహన లేదని, సిబిఐ ఎంక్వయిరీ కానీ, ఏ ఎంక్వయిరీ వేసిన మా నాయకుడు కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అలాగే తెలంగాణ కు మళ్లీ ముఖ్యమంత్రిగా వస్తారని తెలిపారు. మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య మాట్లాడుతూ కాళేశ్వరం కట్టిన మహానేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై సిబిఐ విచారణ కోరడంపై చాలా శోచనీయమని, కాళేశ్వరంపై పీసీ ఘోష్ ఇచ్చిన నివేదిక పిసిసి నివేదిక అని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కేసీఆర్‌ను ఎలా ఇబ్బంది పెట్టాలి అని ఆలోచన తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పబ్బం గడుపుతున్నాడని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్లు బండి దేవదాస్,భాస్కర్ గౌడ్,వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఘనప మధుసూదన్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచులు ఘనప శివజ్యోతి,మాట్ల మధు, వలకొండ వేణుగోపాలరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్లు మోతె మహేష్ యాదవ్, ఏనుగు రాజేశ్వరరావు, పిఎసిఎస్ డైరెక్టర్ అబ్బాడి అనిల్ కుమార్ రెడ్డి,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ఓర్వలేక మతపరమైన రాజకీయాలు

**- ఆలయ అభివృద్ధి పనులపై వివాదాలు మానుకోవాలి**

**- పట్టణ కాంగ్రెస్ నాయకులు షాహిద్ పాషా**

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ ఆలయం అయిన భీమేశ్వర దేవాలయంలో అభివృద్ధి పనులు జరుగుతుండగా, ఆ పనులు చేపట్టిన కొందరు అన్యమతస్తులు పాదరక్షలతో ఆలయ ప్రాంగణంలోకి వెళ్లారని ఇతర సంఘాలు, ఇతర రాజకీయ పార్టీనాయకులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ ఈ ఆరోపణలపై వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు షాహిద్ పాషా స్పష్టతనిచ్చారు. "ఇది మతానికి సంబంధం లేదు. కరెంటు వైర్లు, ఇనుము ముక్కలు, వెల్డింగ్ మిషన్లతో చేసే వృత్తి ఇది. భద్రత పరంగా, ప్రమాదం నివారించుకునేందుకు కార్మికులు పాదరక్షలు ధరించాల్సిందే" ఆపై ఇప్పుడు పడుతున్న వర్షాల దుష్ట వారు రక్షణగా తప్ప మరి ఇతర దుర్దేశంతో వేసుకోలేరని ఇది రాజకీయం చేయడం మానుకోవాలని అని వారు వివరించారు. మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం అనవసరమని, ఆలయ పనులను రాజకీయ రంగు పులమి అడ్డుకోవడం సరికాదని స్పష్టం చేశారు. "వృత్తి పరమైన భద్రతా ప్రమాణాలను మతం ముసుగులో లాగడం తప్పు. ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మానుకోవాలి" అని హెచ్చరించారు. బీసీ నాయకుడు వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హయాంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండటం కొందరు ఇతర పార్టీ నాయకులు, హిందూ సంఘాలు జీర్ణించుకోలేక మతరంగు పులముతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయని, "భీమేశ్వర ఆలయం అభివృద్ధి కేవలం ఒక ఆలయ శోభకు మాత్రమే కాదు. ఇది పట్టణ అభివృద్ధికి, జిల్లాకు ఉన్నత గుర్తింపుకు తోడ్పడుతుందన్నారు. మతం పేరుతో రాజకీయ చర్చలు సృష్టించడం సబబు కాదు" అని తెలిపారు. స్థానికులు గమనిస్తున్నారని శ్రీ రాజరాజేశ్వర ఆలయం అభివృద్ధి పనులు సక్రమంగా జరగడం వేములవాడ పట్టణం, జిల్లా స్థాయిలో అభివృద్ధికి ప్రథమంగా నిలవడానికి దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని కులాలు, అన్ని మతాలు సమాన గౌరవంతో పనులు కొనసాగుతాయని వారు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర దేవస్థాన ఆలయ అభివృద్ధి పనులపై ఇకనైనా వివాదళాలను మానుకొని అభివృద్ధికి అందరూ సహకరించాలని మనవి చేశారు.

## బాలుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం లోని తుంగూర్ గ్రామంలో రేబిస్ వ్యాధితో మరణించిన 3 సంవత్సరాల బాలుడు రక్షిత్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అన్ని విధాలుగా బాలుడి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వరరావు, మునిగల రాజు, మచ్చ శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆసాని సత్యానారాయణ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలలో కాంగ్రెస్ నాయకులు**

**సూర్య చందుర్తి**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటీ రామస్వామి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటి సభ్యులు నాగం కుమార్ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం, మూసుకు ముకుంద రెడ్డి,నృత నవీన్, సంతపురి బాలు, డైరెక్టర్లు ఇందూరి మధు, నాగిరెడ్డి, శ్రీనివాస్, చంటి ప్రసాద్, అజయ్, ఏగొలపు శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, ఆదిత్య రెడ్డి, దేవ స్వామి, దారం చంద్రం, పోతురాజు రవి, లక్ష్మణ్, లింగంపల్లి బాబు పోంచిట్టి తిరుపతి, లింగంపల్లి బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి క్రేన్ కొరకు వినతి పత్రం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం గుండారం రిజర్వాయర్ లో ఈ నెల 05న గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేను ఏర్పాటు చేయాలని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు ఆదేశాల మేరకు కార్యాలయంలో ఎస్ ఓ టు జి ఎం రామ్మోహన్ రావుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. కాగా ప్రతి సంవత్సరం 100కు పైగా గణేశులను వివిధ గ్రామాలైన గుండారం, జూలపల్లి,కమాన్ పూర్, కల్వచర్ల,సబితం, రంగాపూర్, సెంటినరీ కాలనీ, 8వకాలనీ, నాగారం పేర పల్లి గ్రామాల నుండి నిమజ్జనం చేయనున్నారు. 40 టన్నుల క్రేన్ ను ఏర్పాటు చేయాలని నిమజ్జన కమిటీ సభ్యులు జీఎం సుధాకరరావును కోరారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బచ్చల ప్రసాద్, నాయకులు పిడుగు శంకర్ వడ్లకొండ శంకర్, కారోబార్ భీమరాజు తదితరులు ఉన్నారు.

## లైన్స్ క్లబ్ చైర్మన్‌కు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**




కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వాసన్ ఐ బ్యాంక్ డాక్టర్ అరవింద ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా నేత్ర ధానాలను ప్రోత్సహించినందుకుగాను నిర్వహించిన సెమినార్‌లో పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అడిషనల్ డైరెక్టర్ కె.శశి చేతుల మీద నుండి సత్కారం పొందారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సదాశ య ఫౌండేషన్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో సదాశయా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, కమాన పూర్ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నలవెల్లి శంకర్, భీష్మాచారి, చంద్ర మొగిలి, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధికే కాళేశ్వరంపై అవినీతి ఆరోపణలు

**- ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం - కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై విష ప్రచారం, కుట్రలు**

**- పిసి గోష్ కమిషన్ నివేదికపై బీఆర్ఎస్ నిరసన**

**సూర్య, వేములవాడ**

కాళేశ్వరం కూలిందని,అవినితి జరిగిందని పిసి గోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై గౌరవ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన ధర్నా పిలుపు మేరకు వేములవాడ పట్టణ, మండలం పార్టీ నాయకులు నిమ్మశెట్టి విజయ్,గోస్కుల రవి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో ధర్నా, రాస్తారోకో, ర్యాలీ నిర్వహించి పార్టి శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ అని, దానిని చిన్నగా చూపి ప్రజల చెవులో కాంగ్రెస్ నాయకులు పువ్వులు పెడుతున్నారని నిమ్మశెట్టి విజయ్ అన్నారు. కాళేశ్వరం అంటే మూడు అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలు అనీ దానిలో 15 రిజర్వాయర్లు, 21 పంపు హౌస్ లు,19 సబ్ స్టేషన్లు 1531 కిలో మీటర్ల గ్రావిటీ కెనాళ్లు,240 కిలో మీటర్ల టన్నెల్ సోరంగాలు,540మీటర్ల ఎత్తు రివర్స్ పంపింగ్ ద్వారా 40లక్షల ఏకరాలకు గత 6 సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం సాగునీరు అందించిందన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అన్నపూర్ణ పంపు హౌజ్ నుండి పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే లిఫ్ట్ ఆన్ చేసి మిడ్ మానేరు ద్వారా అనంతగిరి, కోండ పోచమ్మ, మల్లన్న సాగార్ ద్వారా హైదరాబాద్ కు నీళ్లు తిసుకపోతూనే, ఇటూ వేములవాడ ఎమ్మెల్యే ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ద్వారా వేములవాడ నియోజకవర్గంలోని 40వేల ఏకరాలకు పంపులను ఆన్ చేస్తూ గతంలో నిళ్లిచ్చారనీ, ఇప్పుడేమో కాళేశ్వర కూలిందని ప్రచారం చేస్తూ ప్రజలను నమ్మిస్తున్నారని విమర్శించారు.ఇకనైనా కాళేశ్వరంపై కుట్ర చేయడం మానుకోవాలని, ప్రజలు చైతన్యవంతులు అన్ని గమనిస్తున్నారని అన్నారు. గత ఎన్నికల్లో తప్పుడు ప్రచారం దోంగ హమిలతో అధికారంలోకి ఎలా వచ్చారో నేడు కూడా కాళేశ్వరంలో అవినితి జరిగిందని కెసిఆర్ పై అవినితి మచ్చ వేసి స్థానిక ఎన్నికల్లో లబ్దిపోందాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని మండిపడ్డారు. సిబిఐకి అప్పజెప్పడం అంటే రాష్ట్ర ప్రభుత్వం చేతులో ఉన్నా స్వయం ప్రతిపత్తి గలలు ఏసీబీలకు కాకుండా కేంద్రంతో కుమ్మక్కై మోడి,రేవేంత్ రెడ్డి చేస్తున్నా కుట్రగా నిమ్మశెట్టి విజయ్ వర్ణించారు.ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేయడంలో భాగమే ఈ రిపేరు చేయకుండా కూలిందని కెసిఆర్ పై అవినితి నెపం వేసి కెసిఆర్ ఆనవాళ్లను చెరిపేయాలని విఫల ప్రయత్నం రేవేంత్ రెడ్డి చేస్తున్నాడని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరంపైన కుట్ర చేస్తున్నదనీ, తెలంగాణ వరప్రదాయిని కాలేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కు అయిన ఖర్చు 94000వేయిల కోట్లైతే లక్ష కోట్ల అవినితి జరిగిందని విష ప్రచారం చేస్తున్నారని నిమ్మశెట్టి విజయ్ అన్నారు తోలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు.. తెలంగాణ నదీ జలాలను ఒక్క రాష్ట్రాలకు తరలించి, కాలేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేననీ, నిన్నటిదాకా సీబీఐపైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చారన్నారు. దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలన్నారు. ఇది ఖచ్చితంగా కాంగ్రెస్, బీజేపీ ఆడుతున్న నాటకం, చేస్తున్న కుట్రన న్నారు. కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చిన ఏ ఏజెన్సీకి ఇచ్చిన భయపడేది లేదన్నారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామన్నారు.బెదిరింపులు, కేసులు మా పార్టీకి కొత్త కాదు, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని పోరాటాలైనా, త్యాగాలైనా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు,మారం కుమార్ సిరిగిరి చందు,జోగిని శంకర్,గోలి మహేష్,శ్రీకాంత్ గౌడ్,ప్రసాద్ రావు,కోండ కనకయ్య,ఎండి ఉమర్,వెంకట్ రెడ్డి,ఆంజత్ పాషా,నరాల దేవేందర్ వాసాల శ్రీనివాస్,సతీష్ రెడ్డి,అనిల్ కుమార్, సందిప్, ఆసద్,రాకేష్,రఫిక్,చిన్న శ్రీనివాస్,షాహిద్,పులి రవి గౌడ్ ఉన్నారు.



# మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ భారీ ధర్నా

**- నాయకులను పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

**- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యములో**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో భారత రాష్ట్ర సమితి కార్య నిర్వహణ అధ్యక్షులు కేటీఆర్ ఆదేశాను సారము హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వరదల సతీష్ కుమార్ పిలుపుమేరకు చిగురు మామిడి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి అంజయ్య మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరిట దాదాపు అరవై సంవత్సరాల పోరాటానికి అర్ధవంతమైన ముగింపు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. నడిసొచ్చే కాలానికి కలిసొచ్చే కొడుకులాగా కేసీఆర్ రూపంలో తెలంగాణ ప్రజలకి దొరికిన గొప్ప నాయకుడు కేసీఆర్ గోదావరి, కృష్ణా జలాలను మన బీడు భూములకు ఎలా మల్లించాలని దాదాపు పదేళ్ల పాటు ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరంను నిర్మించికోవడం జరిగింది. కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడి మీద సిబి ఐ కేసులు పెట్టడం బాధాకరమని అన్నారు. తెలంగాణ సాధించిన వ్యక్తి,అపర భగీరథుడు పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన కేసీఆర్ పైన కక్ష సాధింపు చర్యలను ఖండిస్తున్నామని, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ కి గుణపాఠం తప్పదనీ ఇది ఘోష్ కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్ అని అన్నారు సిబిఐ అంటే కాంగ్రెస్ బిజెపి ఇన్వెస్టిగేషన్ అని మండి పడ్డారు. ధర్నా సంఘటన స్థలానికి చేరుకున్న చిగురుమామిడి పోలీసులకి నాయకులకి మధ్య వాగ్వాదం నాయకులని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మండల మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, మండల ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, మాజీ సర్పంచ్లు జక్కుల రవీందర్, బెజ్జంకి లక్ష్మణ్,సన్నీళ్ల వెంకటేశం, బోయిని శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షులు గీట్ల తిరుపతి రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, సన్నీళ్ల మల్లేష్,పిల్లి వేణు, పీచు జనార్దన్ రెడ్డి, తోడేటి శ్రీనివాస్,నారాయణ,సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ కరివేద మహేందర్ రెడ్డి,నాయకులు కొమ్మెర భూపతి రెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి, మహంకాళి కొమురయ్య,వంతడుపుల దిలీప్ కుమార్, శ్రీనివాస్, బాలయ్య,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నం

**సూర్య ఓదెల**

గుంపుల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోత్కపల్లి పోలీసులు వచ్చి అడ్డుకోవడం జరిగింది. రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టుపై అబద్ధపు అసత్య ప్రచారాలు చేస్తూ కమిషన్ల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ కాలేశ్వరం కేసును సిబిఐ కి అప్పగించడానికి నిరసిస్తూ ఈ రోజు దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో నెలకొన్నటువంటి ప్రధాన సమస్య రైతాంగానికి యూరియ కొరత వెంటనే తీర్చాలని చెప్పి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి,మాజీ జడ్పిటిసి గంట రాములు యాదవ్, మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్,ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి,ఆళ్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చిరంజీవి,రాజుగౌడ్,శ్రీనివాస్, ఎల్లస్వామి,కొమురయ్య మాజీ ఎంపిటిసిలు జీల తిరుపతి, గట్టు శ్రీనివాస్, కిషన్ రెడ్డి నాయకులు సురేష్ గౌడ్,రాజు, శ్రీనివాస్,కుమార్, మధుసూదన్ రెడ్డి ,పర్శరాములు,రంజిత్, గడ్డం అజయ్, వినయ్,కుమారస్వామి,జీల రాజు,రాజ్ కుమార్,కిరణ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- రక్తదాన శిబిరం విజయవంతం**

**సూర్య కరీంనగర్**



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 54 వ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ సూచనల మేరకు మెగా ఫ్యాన్స్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్వర్యంలో కరీంనగర్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు అత్యవసర సమయంలో కరీంనగర్లో రక్త నిల్వలు లేక మెరుగైన వైద్యం కోసం వచ్చిన గర్భిణీ మహిళలు, తలసేమియా చిన్నారుల కోసం రక్త హీనత ఉన్న పెసెంట్లు, ఆక్సడెంట్ అయిన రోగులకు రక్తం దొరకక బ్లడ్ బ్యాంక్లలో తీవ్ర ఇబ్బందులను చూసి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పుర్కరించుకుని మెగా రక్త దాన సిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితలుగా పవన్ కళ్యాణ్ ఫాన్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కందుల రాజి రెడ్డి పాల్గొని రక్త దాన శిబిరాన్ని ప్రారంభించారు. రాజి రెడ్డి మాట్లాడుతూ రక్త దానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణులు కపడవచ్చునని పవన్ కళ్యాణ్ జన్మదినం నాడు ఈ మహా కార్యక్రమంలో రక్త దానం చేసిన అభిమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలొ జనార్దన్, కొమ్ముల కరునకర్, అడ్డగుంట చందు గౌడ్, అడ్డగుంట పవన్ గౌడ్, అరవింద్,కుమార్, పవన్, శ్రీనివాస్, పడాల ప్రసాద్ గౌడ్, కందుకూరి శివ కుమార్, మెగా అభిమానులు పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలేశ్వరంపై సిబిఐ ఎంక్వయిరీకి నిరసనగా బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళన

**సూర్య జిమ్మికుంట**



హుజూరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కాళేశ్వరం పై ప్రజలను తప్పు దోవ పట్టిస్తు, సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది దీంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది పోలీసులు రంగ ప్రవేశం చేసి బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు అనంతరం తక్కలపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కల నెరవేర్చిన కేసీఆర్ పైన కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంపై అ వాస్తవాలను ప్రచారం చేస్తూ వస్తున్నదని విమర్శించారు తెలంగాణ రైతులకు సాగునీరు కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం బ్యారేజీ ఒక పిల్లర్ కుంగిపోతే దాన్ని రెండు సంవత్సరాలుగా మరమ్మత్తులు చేయించక విచారణల పేరుతో కేసీఆర్ ను బదనాం చేస్తున్నారని ఆరోపించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పింగళి రమేష్ పొనగంటి సంపత్ పోడేటి రామస్వామి పొనగంటి మల్లయ్య సురేందర్రావు గాజుల భాస్కర్ పర్లపల్లి రమేష్ భోగం వెంకటేష్ తిరుపతిరెడ్డి జానీ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాష్ట్ర అధ్యక్షుని స్వాగతిద్దాం

**- జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా పర్యటనకు తొలి సారిగా వస్తున్న తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్‌ను అంగరంగ వైభవంగా స్వాగతిద్దామని జిల్లా బీజేపీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాంచందర్ పర్యటనలో బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు, సోషల్ మీడియా ఇన్‌చార్జిలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కార్యక్రమాల ఇన్‌చార్జి గుజ్జ శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేష్, పుప్పాల రఘు, కరివేద మహిపాల్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, మాజీ ఎంపీటీసీ ఎడ్ల జోగి రెడ్డి, మండల నాయకులు బూట్ల శ్రీనివాస్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, గడ్డం అరుణ్, బోనాల మోహన్, కొయ్యడ శ్రీనివాస్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, వేల్పుల ఓదయ్య, రాజు యాదవ్, మధుకర్ రెడ్డి, మల్లారెడ్డి, ఈశ్వరాచారి, వెంకటేష్, లక్ష్మణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### వాస్తవ లాభాలు ప్రకటించి

# 35 శాతం లాభాల వాటా చెల్లించాలి

## - కొత్తగూడెం ధర్నాకు తరలిన టిబిజికేఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆర్జీ-3 అండ్ ఏపీఏ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో టీబీజీకే ఎస్ శ్రేణులు ధర్నాకు కొత్తగూడెం తరలి వెళ్లారు. సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరం లో సాధించిన వాస్తవ లాభాలు వెల్లడించడంతో పాటు 35 శాతం వాటా ప్రకటించి, పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలలని డిమాండ్ చేశారు. అదే విధంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం అసాధారణ జాప్యం చేస్తున్నది. సింగరేణి సంస్థలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది. సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి, కార్మికుల రక్షణ, సంస్థ ఆస్తులను కాపాడుతూ కొత్త బొగ్గు గనులను తీసుకురావడానికి కృషి చేయవలసిన బాధ్యతలను విస్మరించింది. అందుకు విరుద్ధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాల వద్ద సింగరేణి అధికారులు పడిగాపులు కాస్తున్నారు. ఇది అత్యంత గర్హనీయమైన చర్య. ఇప్పటికైనా సంస్థ భవిష్యత్తును, కార్మికుల మనోభావాలను గమనించి నడుచుకోవాలని కోరారు. కార్మికుల హక్కులను కాపాడటం, సాధించడంలో గుర్తింపు సంఘం ఏఐటియూసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ ఘోరంగా విఫలమయ్యాయి. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యానికి వంత పాడుతూ కాలక్షేపం చేస్తున్నాయని అన్నారు. ఈ క్రింది డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేస్తున్నది. వాస్తవ లాభాలపై 35 శాతం వాటాను ప్రకటించాలని, కార్మికులకు ఆదాయపుపన్నును రద్దు చేయాలి, అలవెన్స్‌లపై ఆదాయపన్నును యాజమాన్యమే చెల్లించాలని, అనారోగ్య సమస్య లతో మెడికల్ బోర్డ్‌కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలి. 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలని, వేలంపాట తో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించా లని, సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు తక్షణమే ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నామని, మెడికల్, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్‌లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, 35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10వ క్లాస్ సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని, మారుపేర్లతో పనిచేస్తూ అన్ ఫిట్ అయినా కార్మికుల పిల్లలకు వన్ టైం సెటిల్మెంట్ ప్రకారం ఉద్యోగాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని, జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ఉత్తర్వులు ఇచ్చిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డు కు పిలిచి వారందరిని అన్ ఫిట్ (ఇన్వాలిడేషన్)చేయాలని, కొత్త ట్రాన్స్ఫర్ పాలసీని రద్దు చేయాలి. ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్స్ దేవ శ్రీనివాస్, మాదారపు కేశవరావు, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఈసంపల్లి రమేష్, గట్టు శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీలు గిటుకు శ్రీనివాస్, వేముల రవిశంకర్, వివి గౌడ్, చిప్ప సురేష్, గొర్రె క్రాంతి, కుమార్ యాదవ్, పూసాల శేఖర్, నాయకులు సైన్ల సత్యనారాయణ, గండి శ్రీనివాస్, తొగరు ప్రవీణ్, వీరగోని సంతోష్ గౌడ్, కొప్పుల సురేష్, కుమ్మరి కుంట వెంకటేషం, సుంచు చిరంజీవి, కోరేపు వెంకటేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, పి.భూమయ్య, టి. రామచందర్, ఉప్పరి రాజేష్, బండి మహేందర్, కే. సందీప్, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లి విరుస్తున్న భక్తి పర్వం...

### - గణేష్ మంటపాల వద్ద కుంకుమ పూజలు, అన్న ప్రసాద వితరణ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడల ఏర్పాటు చేసిన గణేష్ మంటపాల వద్ద గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. వాడవాడలా ఎక్కడ చూసినా వినాయక మంటపాలు, మారుమ్రోగుతున్న మైకులు, కుంకుమ పూజలు, అన్నప్రసాద వితరణ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి గ్రామంలోని యాదవనగర్‌లో ఏర్పాటుచేసిన గణేష్ మంటపం వద్ద భక్తులు మేడి శంకర్, రానవేన వెంకట రాజం, ముష్కె సంధిల రాజయ్య, కొమ్ము సదయ్య, బూడిది కొమురయ్య, పెంట మల్లమ్మ, జునుమాల ఓదెలు, జునుమాల అనిల్‌లు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, నిర్వహించారు. విగ్నేశ్వర స్వాముల వారికి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా ప్రత్యేకంగా 51 మంది దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ , కాశి పండిత్ మిశ్రలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గణేష్ మంట పాల వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, మహా అన్న ప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.



## మహిళల ఆర్థిక ఎదగడమే లక్ష్యం

### - మున్సిపల్ కమిషనర్

**సూర్య, జమ్మికుంట**



మహిళలు ఆర్థికంగా అభివృద్ధే చెందాలని, రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సుద్దుదేశంతో మహిళలు ఆర్థిక లావాదేవీలను పెంచుకుంటూ, వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని పెంచడానికి మహిళా సంఘాలు ముందుండి నడుస్తున్నాయని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా పట్టణ సమాఖ్య మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, ఏడిఏంసి మల్లీశ్వరి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారని, పట్టణ జనాభాలో మహిళలు మహిళ సంఘాలలో ఉన్నారని, వారు సొంత కాళ్లపై నిలవడానికి, వారు ఆర్థికంగా ఎదగడానికి సొంతంగా తీసుకున్న లోన్ లతో కొత్త వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదుగుతున్నారని,తెలిపారు మహిళలు తయారు చేస్తున్న వస్తువులకు ఎలాంటి పబ్లిసిటీ లేకపోవడం వల్ల వెనుకబడుతున్నారని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులు, వారు వాడే వస్తువులను స్వయంగా అడిగి తెలుసుకున్నామని ఆయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలుగా ఉన్న ప్రతి ఒక్కరు దానిని పబ్లిష్ చేయాలని అయన తెలిపారు. మహిళ సంఘ సభ్యురాలు తీసుకున్న లోన్ ను సద్వినియోగం చేసుకొని, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి, ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు 2024-25 ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించారు. ముందుగా జీవితాన గెలుపొందిన ప్రార్థన గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజి రెడ్డి, పట్టణ సమాఖ్య కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీతా, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## గణేష్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి యాదవ నగర్ లో ఏర్పాటు చేసిన విగ్నేశ్వర స్వామి మంటపం వద్ద గణేష్ అభివృద్ధి కమిటీ పలువురిని శాలువాలతో సన్మానించారు. గత కొన్ని రోజులుగా విగ్నేశ్వర స్వామి మంటపం వద్ద గణేష్ ఉత్సవాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పలువురిని సన్మానించారు. గ్రామ పురోహితులు నిట్టూరి అంబరీష్ శర్మ, జునుమాల దుద్దేల ఓదేలు, ముష్కె రవి, పెంట రాజమల్లు, బాలే శివప్రసాద్ లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ముష్కె చెర్ల రవి, ఉపాధ్యక్షులు జునుమాల రాజ్ కుమార్, గొడుగు సంపత్, ప్రధాన కార్యదర్శి జునుమాల చిన్న రాజ్ కుమార్, కోశాధికారి కొమ్ము రజనీకాంత్, సహాయ కార్యదర్శి ముష్కె అశోక్, చీర్లంచ తిరుపతి, ముష్కె శ్రీకాంత్, గౌరవ సలహాదారులు మేడి శంకర్, రానవేన రామస్వామి, చీర ఓదెలు సభ్యులు ముష్కె కుమార్, గొడుగు సతీష్, పత్తిపాక కోటి, జునుమాల అశోక్,పైడిపల్లి సతీష్, పసుపునూటి హరీష్, చీర్లంచ రవి, నోముల శ్రీనివాస్, పెంట కనుకయ్య, నోముల కనుకయ్య, జునుమాల సతీష్, రాజ కొమురయ్య, అశోక్, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్షణపై అవగాహన కలిగి ఉండాలి

### - ఏరియా రక్షణ అధికారి సిహెచ్. భాను ప్రసాద్

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఓసీపీ-1బేస్ వర్క్ షాప్ లో ప్రాజెక్ట్ అధికారి జంగేటి. రాజశేఖర్ ఆదేశాల మేరకు హెచ్.ఓ.డీ జీవి సత్యనారాయణ అధ్యక్షతన రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా రక్షణ అధికారి సిహెచ్. భాను ప్రసాద్ విచ్చేసినారు. ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన పనిచేయాలని, పని చేసే ప్రదేశం పరిశుభ్రంగా చూసుకోవాలని, అతి విశ్వాసంతో ఎప్పుడూ పని చేయకూడదన్నారు. జాగ్రత్తలు చూసుకున్న తర్వాతనే పని ప్రారంభించాలని మన సంస్థ జీరో ఆమ్సతో ముందుకెళ్లాలని ఉన్నత ఉన్నతాధికారుల ఆకాంక్షని పేర్కొన్నారు. వారి ఆలోచన మేరకు మనమంతా నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు నక్క రమేష్, ఐ ఎన్ టి యు సి నాయకులు జక్కుల దామోదర్ రావు, రక్షణ అధికారి అజయ్ కుమార్, ఎస్&డి అధికారి మోహన్ రెడ్డి, ఇతర అధికారులు సూపర్వైజర్లు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు. కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఓటర్ ఫైనల్ లిస్ట్ పబ్లికేషన్ చేసిన ఎంపీడీవో

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో ఎన్నికల ఓటర్ ఫైనల్ లిస్ట్‌ను ఎంపీడీవో బద్రి శైలజరాణి పబ్లికేషన్ చేశారు.రామగిరి మండలంలో 16 గ్రామపంచాయితీలు... 158 వార్డులు...32574 ఓట్లు ఉన్నాయి. ఆదివారంపేటలో 8 వార్డులు 1251 ఓట్లు, బేగంపేట 12 వార్డులు 3188 ఓట్లు, బుధవారం పేటలో 8 వార్డులు 1374 ఓట్లు, చందనపూర్‌లో 8 వార్డులు 1037 ఓట్లు, జల్లారం లో 10 వార్డులు 1477 ఓట్లు, కల్వచర్లలో 12 వార్డులు 4505 ఓట్లు, లద్నాపూర్ లో 10 వార్డులు 1999 ఓట్లు, లొంకకేసారంలో 8 వార్డులు 486 ఓట్లు, ముస్త్యాలలో 8 వార్డులు 1267 ఓట్లు, నాగేపల్లి 10 వార్డులు 2089 ఓట్లు, నవాబుపేటలో 8 వార్డులు 834 ఓట్లు, పన్నూర్ లో 14 వార్డులు 5541 ఓట్లు, పెద్దంపేట లో 10 వార్డులు 482 ఓట్లు, రాజాపూర్‌లో 8 వార్డులు 1014 ఓట్లు, రత్నాపూర్ లో 12 వార్డులు 3045 ఓట్లు, సుందిల్లలో 12 వార్డులు 2985 ఓట్లు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీవో దేవరకొండ ఉమేష్, సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ షరీఫ్, కవిత, పంచాయితీ సెక్రటరీ గంగుళ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలకై ఎస్ఎఫ్ఐ ఛలో కలెక్టరేట్

**సూర్య సిరిసిల్ల టౌన్**




భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలంటూ జిల్లా కలెక్టరేట్ ముందు విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో అలసత్వం వహించడం సరికాదన్నారు.రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడం,రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని మండి పడ్డారు. పెరిగిన ధరలకనుగు ణంగా మెస్-కాస్మోటిక్ చార్జీలను పెంచాలని,అద్దె భవనాల్లో నడుస్తున్న సంక్షేమ వసతి గృహాలకు పక్క భవనాలు నిర్మించాలని,రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయొద్దని అన్నారు.విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని తక్షణమే పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమ ంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్,ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్,గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్,శివ,ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి,జలంధర్,అరుణ్,విష్ణు, యశ్వంత్, కృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీల నిర్వహణ..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 6న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడశాఖ అధికారి ఏ.సురేష్ మంగళవారం తెలిపారు.రాష్ట్రస్థాయి సేల్ సర్వీసెస్ టీం రూపకల్పనలో భాగంగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, బ్యాట్మెంటన్, క్రికెట్ (పురుషులకు మాత్రమే), యోగ, క్యారం ఫుట్ బాల్ , హాకీ, కబడ్డి లాన్ టెన్నిస్ , పవర్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ (పురుషులకు మాత్రమే) యోగ కోకో క్రీడా పోటీలు స్త్రీ, పురుషులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు సెప్టెంబర్ 9,10 తేదీలలో హైదరాబాద్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్న ఉద్యోగులకు ఎలాంటి ట్రావెలింగ్ అలవెన్స్, డి ఎ ఇవ్వబడదని, ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించ బడునని, పూర్తి వివరాల కొరకు 9989090097 నెంబర్ నందు సంప్రదించాలని ఏ. సురేష్ తెలిపారు.

## హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోని పలు హాస్టల్‌లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ, ఎస్సీ హాస్టల్ బాలికలు, డిగ్రీ, పీజీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. హాస్టల్ లో నిర్వహించే భోజన సదుపాయాలు, వండే ప్రదేశాలను, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ తో ప్రాణాలు కాపాడిన ఆపద్బాంధవుడు.

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆరోగ్యశ్రీ తో ఎందరో బీదల ప్రాణాలు కాపాడిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సయాద్ అన్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరు సంవత్సరాల కాలం పాటు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహించారని ఈ కాలవ్యవధిలో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం అభ్యున్నతికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని వెల్లడించారు. 108 వంటి అంబులెన్సును ప్రవేశపెట్టి రోడ్డు ప్రమాదం జరిగిన సమయంలో అందుబాటులోకి తెచ్చిన వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, ఎం రఫీక్, మాజీ సర్పంచులు, కటకం రవీందర్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, మాజీ కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు పిల్లి శేఖర్ మతిన్ ఖాన్ పిడుగు శంకర్ భార్గవు శంకర్ చొప్పరి శేఖర్ లల్లు వడ్లకొండ శంకర్ వడ్లకొండ మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు మానుకోవాలి:

**సూర్య, కోనరావుపేట**

కాళేశ్వరం ప్రాజెక్టుపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ మండల నాయకులు మండిపడ్డారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండలం మల్కాపేటలో బీఆర్ఎస్ అధ్యక్షులు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు.బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఇప్పటికే లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందని, హైదరాబాద్ సహా అనేక నియోజకవర్గాలకు నీటిని అందిస్తున్న ప్రాజెక్టుపై అవినీతి ముద్ర వేసి మూసివేయాలన్న ప్రయత్నం తెలంగాణ జలహక్కులపై దాడి అని విమర్శించారు. సీబీఐ దర్యాప్తు పేరుతో ప్రాజెక్టును శాశ్వతంగా నిలిపివేయాలన్న పన్నాగాన్ని ప్రజలు ఖండిస్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,మాజీ ఎంపీపీ చంద్రయ్య, ప్యాక్స్ డైరెక్టర్ జవ్వాజి దేవయ్య,ప్రతాప్ రెడ్డి,వంశీ రావు,ఆరె మహేందర్, బొజ్జ మల్లేశం, రమణ రెడ్డి, దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్,రత్నాకర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, జిన్న అనిల్, గోపాల్ రావు, ఉత్తేమ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, సెర్ప్ ద్వారా అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమాలు మహిళలకు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి సెర్ప్ సిబ్బంది మీద ఉందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరన్ అన్నారు. మంగళవారం జిల్లా డి. ఆర్. డి. ఏ. కార్యాలయం లో సి.సి. ల సమీక్ష సమావేశం బదిలీల ఉత్తర్వుల పత్రాల జారీ పంపిణి కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా లో సెర్ప్ కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వం అప్పగించిన ప్రతి పనిని బాధ్యతతో చేయాలనీ, మార్కెటింగ్, బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, ఫామ్, నాన్ ఫామ్, సంస్థగత నిర్మాణం, ఆర్ సెటి, బి. సి. పాయింట్ తదితర అంశాలపై సమీక్షా నిర్వహించడం జరిగింది.

## బలవీర హనుమాన్ దేవాలయంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యేక పూజలు

**సూర్య, మంథని**

మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట బలవీర హనుమాన్ దేవాల యాన్ని మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి భవాని సందర్శించి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్ సీనియర్ సివిల్ జడ్జి భవానిని శాలువాతో సత్కరించి, సన్మానించారు.

## బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ లో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన చీటి వినోద్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 25కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి సహకారంతో ఫౌండేషన్ సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిప్పకుర్తి అరవింద్, చెన్నోజు చంద్రశేఖర్ కన్నూరి నరేష్, కుక్క ప్రసాద్, మట్ట రాజయ్య పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భూ సేకరణ సమస్యలు పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూసేకరణ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, భారత జాతీయ రహదారి సంస్థ ప్రాంతీయ అధికారి శివశంకర్, వరంగల్ ప్రాజెక్ట్ సంచాలకులు నాగరాజు, రెవిన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు.భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలను గ్రామాలు సర్వే నెంబర్ల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందిన పరిహారం, మార్కెట్ రేటు, భూమి అప్పగించకపోవడానికి కారణాలు వంటి వాటిపై అధికారు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమా వేశంలో రెవెన్యూ అధికారులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

### - పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్

**సూర్య-గోదావరిఖని:**

గణేష్ నవరాత్రుల అనంతరం జరిగేటువంటి గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం కార్యక్రమాలను ప్రజలు భక్తి భావంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని భక్తులను పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఆయన స్థానిక పోలీసులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సెంటర్ సందర్శించి పిటిషన్ లకు సంబంధించిన రికార్డ్ లను తనిఖీ చేశారు. నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్ కేసులు వివరాలు, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, సినీనటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పెద్దపల్లి బ్లడ్ బ్యాంకులో మంగళవారం 20మంది అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాన్ అభిమానులు మాట్లాడుతూ, సంపూర్ణ ఆయురారోగ్యాలతో తెలుగు ప్రజలకు మరింత సేవలను అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కేకుకోసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గ నాయకులు రాసూరి హరిక్రిష్ణ, కనుకుంట్ల శివ, పెర్క నీరజ్, తమ్మిశెట్టి మనోజ్, మాటూరి అజయ్, పులిపాక రాజు, జంగా కుమార్, సానవేని రవీందర్, వీర్రాజు కవంపల్లి, భూమేష్ శిరసాయి, కాంపల్లి వినయ్, కాంపల్లి బన్నీ పాల్గొన్నారు.

## విద్యార్థులకు టి షర్ట్స్ అందజేత

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నారాయణపూర్ సేవ సంస్థ ఆధ్వర్యంలో 105 టి షర్ట్స్ మంగళవారం అందజేశారు. విన్నో క్రాప్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాంబాబు , సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా వాటిని అందించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలతో కూడిన విద్యను నారాయణపూర్ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులచే బోధించబడే చక్కని విద్యను అభ్యసించి దేశానికి గర్వకారణంగా నిలబడే పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకునూరు చంద్రశేఖర్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోహరచారి,నారాయణపూర్ సేవా సంస్థ అధ్యక్షులు మోతె దేవి రెడ్డి, సుదర్శన్ బాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి, దుబ్బ విశ్వనాథం, వంగాల దేవారెడ్డి, లద్దునూరి తిరుపతి, దుబ్బ విశ్వనాథం, వంగాల దేవి రెడ్డి, లద్దు నూరి తిరుపతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.